నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
1
మహబూబ్‌నగర్
మంగళవారం అక్టోబర్ 15, 2024 www.navatelangana.com

జనగామ మైన్స్ ఏడీని సస్పెండ్ చేయండి

- ప్రైవేటు సంస్థ నుంచి రూ.5.12 కోట్లు రాబట్టండి
- చీఫ్ సెక్రటరీకి జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి ఫిర్యాదు

నవతెలంగాణ జడ్చర్ల



ప్రైవేటు సంస్థతో కుమ్మక్కై ప్రభుత్వానికి కోట్లాది రుపాయలు రాకుండా చేసిన ప్రస్తుత జనగామ మైన్స్ ఏడీ విజయ్ కుమార్ పై తక్షణం చర్యలు తీసుకోవాలని జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి డిమాండ్ చేశారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ సెక్రటరీకి ఫిర్యాదు చేసారు. సోమవారం మీడియాకు విడుదల చేసిన ఒక ప్రకటనలో అనిరుధ్ రెడ్డి ఈ ఉదంతం పూర్వాపరాలను వివరించారు. బాలానగర్ మండంల కేంద్రలోని సర్వే నెంబర్ 118/పి కలిగిన భూమిలో వారాహి అనే ప్రైవేటు సంస్థకు చెందిన వ్యక్తులు బయటి నుంచి బారీ స్థాయిలో మట్టిని తరలించుకొని వచ్చి అక్కడున్న పెద్దచెరువు కాల్వను పూడ్చి వేసి దాని దిశను మళ్లించిన విషయంగా గత ఫిబ్రవరి నెలలో అనిరుధ్ రెడ్డి స్వయంగా క్షేత్రస్థాయిలోకి మీడియాను కూడా తీసుకెళ్లి అక్కడ జరిగిన వ్యవహారాన్ని చూపించారు.ఈ వ్యవహారం పై మీడియాలో కూడా పెద్ద ఎత్తున కథనాలు కూడా వెలువడ్డాయి. ఈ నేపథ్యంలోనే అప్పట్లో మహబూబ్ నగర్ జిల్లా మైన్స్ ఏడీగా పని చేస్తున్న విజయ్ కుమార్ కూడా ఈ విషయంగా విచారణ చేసి అక్రమాలకు పాల్పడిన వారాహి సంస్థ అక్రమంగా మట్టి తరలింపునకు సంబంధించి ప్రభుత్వానికి రూ.5.12 కోట్లను సీనరేజ్ చార్జీలుగా చెల్లించాలని నోటీసులిచ్చారు. అయితే విజయ్ కుమార్ కు మహబూబ్ నగర్ నుంచి జనగామకు బదిలీ కాగా తాను బదిలీపై వెళ్లిపోవడానికి ఒక్కరోజు ముందు విజయ్ కుమార్ గతంలో తాను జారీ చేసిన ఉత్తర్వులను తానే రద్దు చేస్తూ వారాహి సంస్థ ఎలాంటి సీనరేజి చార్జీలను చెల్లించనవసరం లేదని చెప్తూ మొత్తం రూ.5.12 కోట్లను మాఫీ చేసారు. సర్వే నెంబర్ 118/పి లో ఉన్న మట్టి ఎక్కడి నుంచో తరలించుకొని వచ్చింది కాదన్నారు. అదంతా అక్కడే తవ్విపోసిన మట్టి అని తన ఉత్తర్వుల్లో పేర్కొన్నారని ఈ సందర్భంగా అనిరుధ్ రెడ్డి తెలిపారు. అయితే ఈ అక్రమాలపై లోతుగా దర్యాప్తు చేయాలంటూ అనిరుధ్ రెడ్డి ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయగా జిల్లా కలెక్టర్ నలుగురు ఉన్నతాధిరారులతో ఒక ఫోర్ మెన్ కమిటీని నియమించి ఈ వ్యవహారంపై విచారణ జరిపించారు.ఈ కమిటీలో మహబూబ్ నగర్ ఆర్డీఓ ఇ.నవీన్, ఇరిగేషన్ ఇఇ సీహెచ్ ఉదయ్ శంకర్, సర్వే లాండ్ రికార్డ్స్ ఏడి ఎస్.కృష్ణారావు, డిడి మైన్స్ కే.నరసింహారెడ్డి తదితర అధికారులు ఉన్నారు. ఈ ఫోర్ మెన్ కమిటీ ఇచ్చిన నివేదికలో సర్వే నెంబర్ 118/పి లో ఉన్న మట్టి, అక్కడ పోసిన మట్టి రంగు వేర్వేరుగా ఉండటంతో అదంతా ఇతర ప్రాంతాల్లో తవ్వి అక్కడకు తరలించిందని నిర్ధారించారు. అక్రమంగా 1.67 లక్షల టన్నుల మట్టిని తవ్వి తీసుకొచ్చారని అధికారులు గుర్తించారు. ఈ నేపథ్యంలోనే అనిరుధ్ రెడ్డి చీఫ్ సెక్రటరీకి ఫిర్యాదు చేసారు. ఫోర్ మెన్ కమిటీ అక్కడ వేసిన 1.67 లక్షల టన్నుల మట్టి బయటి నుంచి తీసుకొచ్చిందని నిర్ధారించారని, దీంతో వారాహి అక్రమాలు నిరూపణ అయ్యాయని చెప్పారు. వారాహికి వత్తాసు పలికి తాను బదిలీ కావడానికి ఒక్క రోజు ముందు వారాహి సంస్థకు అనుకూలంగా ఉత్తర్వులిచ్చిన మైన్స్ ఏడీ విజయ్ కుమార్ ను తక్షణం విధుల నుంచి సస్పెండ్ చేయాలని, వారాహి సంస్థ నుంచి గతంలో నిర్ణయించిన విధంగా రూ.5.12 కోట్ల ను రాబట్టాలని ఈ సందర్భంగా అనిరుధ్ రెడ్డి డిమాండ్ చేశారు.

బీసీ కుల సంఘాల పోరాటాల ఫలితమే జీవో విడుదల



నవ తెలంగాణ- మహబూబ్ నగర్

బీసీలకు కుల గణాంకణ చెయ్యాలని బీసీ సమాజ్, బీసీ సంఘాల పోరాట ఫలితమే ప్రభుత్వం జీవో విడుదల చేసిందని బీసీ సమాజ్ రాష్ట్ర కార్యదర్శి ఎం శ్రీనివాస్ తెలిపారు. సోమవారం సంఘం కార్యాలయంలో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కుల గణన విషయంలో గత నాలుగు నెలల క్రితం ఓటర్ల జాబితా ఆధారంగా స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్లాలి అని ఆలోచన వచ్చినప్పటి నుండి ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా, రాష్ట్రవ్యాప్తంగా చాలా జిల్లాలలో బీసీ సమాజ్ ఆధ్వర్యంలో సభలు, సమావేశాలు పెడుతూ సమగ్ర కులగణనను చేసిన తర్వాతనే స్థానిక సంస్థలకు వెళ్లాలని డిమాండ్ చేయడం జరిగిందన్నారు. అదేవిధంగా కాంగ్రెస్ ప్రభుత్వం గత అసెంబ్లీ ఎన్నికల ముందు కామారెడ్డి డిక్లరేషన్ ప్రకటిస్తూ కులగణన చేసిన తర్వాత 42 శాతం రిజర్వేషన్ అమలు చేసిన తర్వాతనే ఎన్నికలకు వెళ్తామని ప్రకటించిన విషయాన్ని ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా జనాల్లోకి తీసుకెళ్లి ప్రభుత్వం సమగ్ర కులగణన కు జీవోను విడుదల చేసేటట్లు చేయడంలో బీసీ సమాజ్ పాత్ర చాలా కీలకమని అన్నారు..బీసి ఇంటలెక్చువల్ ఫోరం కన్వీనర్ చిరంజీవులు, కాంగ్రెస్ ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా బీసీ కుల గణన చేయాలని, 42 శాతం రిజర్వేషన్ అమలు చేసిన తర్వాతనే ఎన్నికలకు వెళ్లాలని వాళ్ళు చేసిన ఎన్నో కార్యక్రమాలు, దీక్షలలో బీసీ సమాజ్ తరఫున పాల్గొనడం జరిగిందన్నారు. పిసిసి అధ్యక్షుడ హోదాలో మహేష్ కుమార్ గౌడ్ ,బీసీ బిడ్డగా సోమవారం సమగ్ర కుల గణన కు జీవో జారీచేయడం వెనక కృషి అపారమన్నారు.కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధీ ఆలోచన విధానానికి రూపకల్పన చేసి, ఆయన హామీని నిలబెట్టుకొని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ సమగ్ర గణన జీవోను విడుదల చేయడం పట్ల బీసీ సమాజ్ వర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కుమ్మరి సంఘం జిల్లా అధ్యక్షుడు బుగ్గన్న, పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షుడు సారంగి లక్ష్మీకాంత్, జాంగ్ర సంఘం జిల్లా అధ్యక్షుడు మహేందర్ ,సీనియర్ న్యాయవాది మద్దూరి కృష్ణ, పద్మశాలి సంఘం నాయకుడు సుకుమార్, బీసీ సమాజ్ ఉమ్మడి జిల్లా కో కన్వీనర్ సవారి సత్యం, దేవరకద్ర నియోజకవర్గ బీసీ సమాజ్ కన్వీనర్ బి.శేఖర్, బీసీ సమాజ్ సభ్యులు తిరుపతయ్య, పాల్గొన్నారు..

రూ. 10 నాణేలు చెల్లుబాటు..



నవ తెలంగాణ - మహబూబ్ నగర్ డెస్క్

రూ.10 నాణాలు చట్టబద్ధమైనవని, వీటిని రోజువారీ లావాదేవీలకు ఉపయోగించవచ్చునని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అధికారులు స్పష్టం చేశారు. ప్రతి యూనియన్ బ్యాంకు శాఖ లోనూ రూ. 10 నాణేలను పంపిణీ చేయడం జరుగుతున్నది. దీంట్లో భాగంగా ప్రతి యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా శాఖలో కాయిన్ మేళాలు నిర్వహించటం జరుగుతున్నాయి. రూ.10 నాణేలు అవసరమైన వాళ్ళు, మరిన్ని వివరములకు మీ దగ్గరలోని యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా శాఖ లో సంప్రదించవచ్చును.

విద్యుత్ షాక్ తో యువకుని మృతి

నవతెలంగాణ- బాలానగర్



బాలానగర్ మండల పరిధిలోని కేతిరెడ్డిపల్లి గ్రామంలో వ్యవసాయ పొలం వద్ద విద్యుత్ మరమ్మతులు చేస్తుండగా కేతిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన కటికే హరిలాల్ (30) అక్కడి కక్కడనే మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

నవతెలంగాణ మిడ్జిల్

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి చెందినట్లు ఎస్సై శివ నాగేశ్వర్ నాయుడు తెలిపారు. మండలంలోని వాడియాల గ్రామానికి చెందిన కృష్ణయ్య వయసు 47 దసరా పండుగ రోజు రోడ్డు ప్రమాదాల్లో గాయాలు కాగా చికిత్స పొందుతూ మృతి చెందినట్లు ఆయన తెలిపారు మృతునికి భార్య ,ఇద్దరు పిల్లలు ఉన్నారు

తిర్మలాపూర్‌లో క్రికెట్ టోర్నమెంట్

నవతెలంగాణ రాజాపూర్



రాజాపూర్ మండలంలోని తిరుమలాపూర్ గ్రామంలో మేకల శంకరయ్య గారి జ్ఞాపకార్థగా గ్రామ స్థాయి క్రికెట్ టోర్నమెంట్‌ను శంకరయ్య కుమారుడు మాజీ వార్డు మెంబెర్ కాంగ్రెస్ మండల యువ నాయకులు మేకల శ్రీనివాస్ ఆధ్వర్యం లో నిర్వహించారు.ఈ టోర్నమెంట్లో గ్రామ క్రికెట్ క్రీడా కారులు అందరూ పాల్గొని విజయవంతం చేశారు. గ్రామ పెద్దలకు, యువకులకు, క్రీడాకారులకు క్రీడాభిమానులకు, ఆంపియర్ గా విధులు నిర్వహించిన రహీమద్ పాషా గారికి పాల్గొన్న ప్రతి ఒక్కరికి కాంగ్రెస్ రాజాపూర్ మండల యువ నాయకులు మేకల శ్రీనివాస్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ముందుగా ఈ క్రికెట్ టోర్నమెంట్లోమొదటి బహుమతి గుఢ్ల యాదగిరి టిమ్, రెండవ బహుమతి కావాలి గణేష్ టిమ్ అందుకున్నాయి. అదేవిధంగా బెస్ట్ బ్యాటింగ్ అవార్డు కావాలి నరేష్,బెస్ట్ ,బౌలింగ్ కావాలి రాజులకు పోందారు.

ప్రజావాణి ఫిర్యాదులను పరిష్కరించాలి

- కలెక్టర్ విజయేందిర బోయి
- అధికారులకు ఆదేశం
- మహబూబ్‌నగర్‌లో 30 ఫిర్యాదులు

నవ తెలంగాణ మహబూబ్ నగర్



ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అధికారులను ఆదేశించారు..సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 30 ఫిర్యాదులు వచ్చినట్లు తెలిపారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను విన్నవిస్తూ జిల్లా కలెక్టర్,అదనపు కలెక్టర్(రెవెన్యూ) లకు అర్జీలు సమర్పించారు. కాగా, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని కమిషనర్ అధికారులకు సూచించారు. ప్రజావాణి కార్యక్రమం లో జిల్లా అధికారుల సమన్వయ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ శాసన సభ్యులు, శాసన మండలి సభ్యులు,ఎంపీ.లు ,మంత్రులు, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు ,వి.ఐ.పి. ల నుండి వచ్చిన లేఖలకు సంబంధిత అధికారులు వెంటనే సమాధానం ఇవ్వాలని ఆదేశించారు.అదే విధంగా ప్రజా వాణి కార్యక్రమం,సీఎం.ప్రజావాణి కార్యక్రమం లో వచ్చిన ఫిర్యాదులు సమీక్షించారు.పెండింగ్ లో నున్న దరఖాస్తులు ఆయా శాఖల అధికారులు సత్వరం పరిశీలించి అర్థవంతంగా రిప్లై అంద చేయాలని సూచించారు. ఇందిరమ్మ ఇండ్ల అమలుకు గ్రామ స్థాయిలో ,మున్సిపల్ వార్డ్ స్థాయి లో కమిటీలు ఏర్పాటుకు ప్రతిపాదనలు వెంటనే పంపాలని ఆదేశించారు.గ్రామ స్థాయిలో గ్రామ పంచాయతీ స్పెషల్ ఆఫీసర్ చైర్మన్ గా,స్వయం సహాయక మహిళా సంఘాల నుండి ఇద్దరు మహిళలు,అభివృద్ధి పై ఆసక్తి కలిగి వున్న ముగ్గురు సభ్యులను గ్రామం నుండి నియమించాలన్నారు. ఇందులో ఒకరు ఎస్సీ, ఒకరు బీసీ,లు ఉండాలన్నారు. పంచాయతీ కార్యదర్శి కన్వీనర్ గా ప్రజా ప్రతినిధులతో సంప్రదించి వెంటనే ఏర్పాటు చేయాలని ,వార్డు స్థాయిలో వార్డ్ కౌన్సిలర్ చైర్మన్‌గా,స్వయం సహాయక మహిళా సంఘాల నుంచి ఇద్దరు మహిళలు, ముగ్గురు స్థానిక సభ్యులను ఇందులో ఒకరు ఎస్సీ., బీసీలు ఉండాలన్నారు. వార్డు ఆఫీసర్ కన్వీనర్ గా కమిటీ ల ఏర్పాటుకు ప్రతి పాదనలు ప్రజా ప్రతినిధులు శాసన సభ్యులతో సంప్రదించి వెంటనే పంపాలని అన్నారు.జిల్లా ఇన్చార్జి మంత్రి ఆమోదంతో జిల్లా కలెక్టర్ కమిటీల ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. మండలం కు ఒకటి చొప్పున వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలని,తర్వాత మిగతా కొనుగోలు కేంద్రాలు వారం రోజుల్లో ప్రారంభించాలని కలెక్టర్ సూచించారు.పాఠశాలలు, అంగన్ వాడిలు,కె.జి.బి.వి లు, రెసిడెన్షియల్ పాఠశాలలో విద్యార్థుల్లో కూరగాయల మొక్కలు పెంపకం అవగాహన కలిగించేందుకు జిల్లాలోని1412 పాఠశాలల్లో ఆకుకూరలు, కాయగూరల విత్తనాల కిట్ లను ఉద్యాన శాఖ ద్వారా జిల్లా కలెక్టర్ ఆయా శాఖల అధికారులకు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో అదనపుకలెక్టర్ (రెవెన్యూ) మోహన్ రావు,జడ్పీటీసీఈఓ వెంకట రెడ్డి, డీఆర్‌డి. ఓనర్సింహులు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

ప్రజావాణి ఫిర్యాదులను వెంటనే పరిష్కారిస్తాం

నవతెలంగాణ- నవాబ్ పేట



ప్రజావాణి ఫిర్యాదులను వెంటనే పరిష్కారిస్తాం అని ఎంపీడీవో జయరాం నాయక్ అన్నారు.సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో జయరాం నాయక్ అధ్యక్షతన కొనసాగుతున్న ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా ప్రజలు తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ నాలుగు ఫిర్యాదులు అందాయని తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో ప్రజలకు ఏలాంటి సమస్యలు ఉన్నా మండల స్థాయిలో ప్రతి సోమవారం ప్రజావాణి ఫిర్యాదులను స్వీకరించడానికి ఈ కార్యక్రమం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిందని సూచించారు.కావున తమ సమస్యలను పరిష్కరించేందుకు ప్రతి మండల అధికారి అందుబాటులో ఉంచామని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో మండల తహశీల్దార్ శ్రీనివాసులు ఎంపీఓ బద్రు నాయక్ ,సూపరింటెండెంట్ గోవింద రెడ్డి ,ఏపీఎం జీవరత్నం, ఏపీఓజ్యోతి ,ఇంజినీర్లు, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలి :ఎస్ఎఫ్ఐ

నవ తెలంగాణ - మహబూబ్ నగర్



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు చెల్లించవలసిన ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలని, ప్రైవేటు విద్యాసంస్థల యజమానులతో చర్చలు జరిపి సమస్య పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ప్రశాంత్ డిమాండ్ చేశారు. సోమవారం ఎస్ఎఫ్ఐ కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ ప్రభుత్వం తక్షణమే పెండింగ్ ఫీజు రీయంబర్స్ మెంట్స్ , స్కాలర్ షిప్స్ విడుదల చెయ్యాలన్నారు. ప్రభుత్వం ప్రైవేట్ డిగ్రీ, పీజీ కళాశాల యాజమాన్యాలతో చర్చలు జరిపి సమస్యలు పరిష్కారం చెయ్యాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో గత ఆరేండ్ల నుండి 8 వేల కోట్ల పైగా పెండింగ్ లో ఉన్న ఫీజు రీయంబర్స్ మెంట్స్ , స్కాలర్ షిప్స్ విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ తరపున డిమాండ్ చేశారు.ఈ ఫీజులను విడుదల చేయకపోవడం వల్ల ఇప్పటికే చాలా రకాల ప్రవేశ పరీక్షలు పూర్తి అయ్యి ఉన్నత చదువులకు వెళ్ళేవారికి తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని ,పేద విద్యార్థులు తమ అప్పులు చేసి మరి సర్టిఫికేట్స్ తీసుకుంటున్నారని తెలిపారు. ఒక్క ప్రక్కన విద్యార్థులు ఇబ్బందులు,మరోవైపు యాజమాన్యాలు అప్పులు తెచ్చి నడిపిస్తున్నామని ,జీతాలు చెల్లించలేమని సోమవారం నుంచి కళాశాలల బంద్ కు పిలుపునిచ్చారు.దీనిని ప్రభుత్వం యాజమాన్యాలతో చర్చించి పేద విద్యార్థులు నష్టం లేకుండా నిధులు విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ కోరుతుందన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వ రంగంలో డిగ్రీ ,పీజీ. కళాశాలలు కంటే ప్రైవేట్ రంగంలో ఎక్కువ ఉన్నాయని వాటిలో ఎక్కువ మంది పేద విద్యార్థులు, ఎస్సీ, ఎస్టీ, బీసీ., మైనారిటీ విద్యార్థులే నష్టపోతారని తెలిపారు. ఒక్క ప్రక్కన విద్యలో విప్లవాత్మక మార్పులంటూ ఇంటర్నేషనల్ స్కూల్స్ ప్రారంభం చేస్తూనే విద్యార్థుల ఫీజులను గత ప్రభుత్వం వలె విద్యారంగానికి ప్రాధాన్యత తగ్గించి విద్యను ప్రైవేట్ రంగంలో మార్చే ప్రయత్నం చేస్తోందన్నారు.తక్షణమే ప్రభుత్వం ఫీజులను విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ డిమాండ్ చేస్తోందన్నారు.. లేకపోతే రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు నిర్వహిస్తామని ప్రభుత్వానికి హెచ్చరించారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు భరత్ నాయకులు నందు, ఈశ్వర్, రాము, ప్రవీణ్,శివ,సాయి, తదితరులు పాల్గొన్నారు.

పూలే విగ్రహా ధ్వంసం చేసిన దుండగులను అరెస్టు చేయాలి



నవతెలంగాణ-గండీడ్

వరంగల్ జిల్లా దేశాయిపేట గ్రామంలో మహత్మ జ్యోతిరావు పూలే విగ్రహా ధ్వంసం చేసిన దుండగులను వెంటనే అరెస్టు చేయాలని మహమ్మదాబాద్ పోలీస్ స్టేషన్ లో సోమవారం బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు దోమ వెంకటేష్ ఆధ్వర్యంలో ఫిర్యాదు చేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీలు లక్ష్మి మోహన్, వేణు,బీజేపి మండల అధ్యక్షుడు కృష్ణ,బీసీ సంఘా రాష్ట్ర నాయకులు దోమ వెంకటయ్య, గుళ్ల శ్రీనివాస్,పత్తి గోపాల్,రాజకుమార్, కుదుముల రాజు,హరిప్రసాద్,చందు,రాజు, రామకృష్ణ,దస్తగిరి పాల్గొన్నారు.

పదో తరగతి పరీక్షల సమయం పెంచాలి

- విద్యాశాఖ సంచాలకులు నర్సింహారెడ్డికి పీఆర్టీయూ తెలంగాణ వినతి



నవతెలంగాణ- నవాబ్ పేట

10వ తరగతి పరీక్షలలో బయాలజి, భౌతిక శాస్త్రం పరీక్షల సమయాన్ని మరో 20 నిమిషాలు పెంచా లని సోమవారం పాఠశాల విద్యా శాఖ కమిషనర్,డైరెక్టర్ శ్రీ నరసింహారెడ్డికి పీఆర్‌టీయూ తెలంగాణ పక్షాన కోరారు.బయాలజీ మరియు భౌతిక శాస్త్రాలలో విద్యార్థులు చిత్రాలు వేయవలసి ఉన్నందున సమయం సరిపోవడంలేదని పలువురు విద్యార్థులు, విషయ నిపుణులు, ఉపాధ్యాయులు గుర్తించి సంఘం దృష్టికి తీసుకువచ్చారు.ఈ విషయం పట్ల విద్యాశాఖ సంచాలకులు నరసింహారెడ్డి సానుకూలంగా స్పందించి పరిశీలిస్తామని హామీని ఇచ్చారు.మండల విద్యాధికారుల ప్రయాణ భత్యాన్ని పెంచాలి పీఆర్టీయూ తెలంగాణ తరపున సూచించారు .ఒకే మండల విద్యాధి కారికి నాలుగైదు మండలాల మొదలుకొని 12 మండలాల వరకు ఇన్చార్జిలు ఉండడం వల్ల పర్యవేక్షణ కొరవడి విద్యా వ్యవస్థ గాడి తప్పిన వేళ ప్రజా ప్రభుత్వంలోని రేవంత్ రెడ్డి పాలన లో ప్రతి మండలానికి ఒక మండల విద్యాధికారిని నియమించడం ఫలితంగా పర్యవేక్షణ గాడిలో పెట్టడం వల్ల నర్సింహారెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. పీఆర్టీయూ తెలంగాణ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు భూపతి సింగ్ మహబూబ్ నగర్ జిల్లా అధ్యక్షులు శ్యాంబాబు తీసుకెళ్ళారని తెలిపారు.

నిజాయితీ చాటుకున్న ఆటో డ్రైవర్

నవతెలంగాణ- జడ్చర్ల

జడ్చర్ల పట్టణంలో కర్నూలుకు చెందిన రాఘవేంద్ర ఆటోలో ప్రయాణించి తన బ్యాగును మర్చిపోయాడు. అందులో ఐదు వేల రూపాయల నగదు, ఒరిజినల్ ఏటీఎం కార్డ్స్, పాన్ కార్డు ,ఆధార్ కార్డు మొదలగునవి ఉన్నాయి.వాటిని జడ్చర్ల పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు ఇవ్వగా పోలీసులు ఆటో యూనియన్ ప్రెసిడెంట్ షేక్ హాజీ కి విషయం తెలుపగా యూనియన్ నాయకుడు ఆటో వారికి సమాచారం ఇవ్వగా మున్నా అనే వ్యక్తి తన ఆటోలో బ్యాగు ఉన్నదనీ తెలిపారు. అట్టి బ్యాగును పట్టణ సిఐ ఆది రెడ్డి కి అప్పగించారు. సీఐ ఆదిరెడ్డి బ్యాగును రాఘవేంద్ర కు అప్పగించారు. ఆటో డ్రైవర్ మున్నా ను వారు అభినందించారు.



ఎంపీడీవోకు ఘనంగా సన్మానం



నవతెలంగాణ బాలానగర్

బాలానగర్ మండల అభివృద్ధి అధికారిగా నియమితులైన ఎంపీడీవో అనిల్ కుమార్ రెడ్డికి సోమవారం మండల సిబ్బంది గ్రామ కార్యదర్శులు ఘనంగా సన్మానించారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమం ముగిసిన అనంతరం సన్మానించారు.

గ్యాస్ పత్రాల పంపిణీ

నవతెలంగాణ బాలానగర్.

తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు కాగానే మహిళలకు 500 కే గ్యాస్ సిలిండర్ ఇవ్వటం జరుగుతుందని రేవంత్ రెడ్డి ప్రకటన చేశారు. మాట నిలబెట్టుకున్న ప్రభుత్వం మహిళలకు గ్యాస్ సిలిండర్ పత్రాలను సోమవారం మండల మండల కేంద్రంలో గ్రామ పంచాయతీ కార్యాల ఆవరణలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు వెంకటేశ్వర రెడ్డి.మహిళలకు అందజేశారు.ఇప్పటికే ప్రభుత్వం వారి వారి ఖాతాలో సబ్సిడీ డబ్బులను జమ చేస్తుందని ఆయన అన్నారు.మాజీ సర్పంచ్ వీరప్ప, గ్రామా కార్యదర్శి జగన్‌నాయక్. పెద్దలు పాల్గొన్నారు



నూతన ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్‌కు ఘన సన్మానం



నవతెలంగాణ-మహబూబ్ నగర్

మహబూబ్ నగర్ అర్బన్ అథారిటీ (ముడా) చైర్మెన్ గా నియామకమైన లక్ష్మణ్ యాదవ్ ను సోమవారం జిల్లా కేంద్రంలోని న్యూ టౌన్ లో యువజన కాంగ్రెస్ నాయకుడు మహమ్మద్ ఇమ్రాన్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఆయనను పూలమాలలు, శాలువాలతో సత్కరించారు.ఇమ్రాన్ మాట్లాడుతూ సీనియర్ కాంగ్రెస్ నాయకుడు లక్ష్మణ్ యాదవ్ సేవలను గుర్తించి కాంగ్రెస్ పార్టీ ఆయనకు ముడా చైర్మన్ గా నియామక చేయడం సంతోషంగా ఉందన్నారు. లక్ష్మణ్‌యాదవ్ భవిష్యత్తులో మరిన్ని పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు. లక్ష్మణ్ యాదవ్ కు ముడా చైర్మన్ గా నియామకం చేసినందుకు సీఎం రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి లకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మహమ్మద్ ఇద్రీస్, ఎండి.నవీద్, మహమ్మద్ నదీమ్, ముజీబ్, అన్వర్ తదితరులు పాల్గొన్నారు.



ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్‌కు సన్మానం

నవతెలంగాణ-మహబూబ్‌నగర్

మహబూబ్ నగర్ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ(ముడా) చైర్మన్‌గా ఎన్నికైన లక్ష్మణ్ యాదవ్‌ను సోమవారం యాదవ జర్నలిస్టులు మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు లక్ష్మణ్ యాదవ్ దంపతులను ఘనంగా సన్మానించారు. అనంతరం వారు మాట్లాడుతూ లక్ష్మణ్ యాదవ్ మరిన్ని ఉన్నత పదవులు అదిరోహించి యాదవజాతి ఖ్యాతిని చాటాల న్నారు. ఈ కార్యక్రమంలో టీవైజేయూ రాష్ట్ర కమిటీ సభ్యుడు గోకులం వెంకటేశ్ (టీఎస్ న్యూస్), జిల్లా నాయకులు కృష్ణ(ఐన్యూస్), నాగేష్(బిగ్‌టీవీ), శ్రీను (టీవీ5),కృష్ణ (సూర్య),వెంకటేశ్ (మెట్రో), రవికుమార్ (డీడీన్యూస్), శేఖర్(ఈనాడు), వెంకటేశ్(ఎస్9), శ్రీనివాస్(ఐఎన్‌బీ), గోపాల్(ఎం6), మాజీ సర్పంచ్ యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
2
వనపర్తి
మంగళవారం | అక్టోబర్ 15, 2024 | www.navatelangana.com

ప్రజావాణికి ఆరు ఫిర్యాదులు : ఎస్పీ



నవతెలంగాణ -వనపర్తి

జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ఆరుగురు వివిధ సమస్యలపై ప్రజావాణిలో ఫిర్యాదులు అందజేసినట్లు ఎస్పీ రావుల గిరిధర్ సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రతి ఫిర్యాదును స్వయంగా పరిశీలించి సంబంధిత పోలీస్‌స్టేషన్ అధికారులకు తక్షణమే బాధితులకు న్యాయం చేయాలని అదేశాలు జారీ చేసినట్లు ఎస్పీ పేర్కొన్నారు. భూతగాదాలకు సంబంధించిన ఫిర్యాదులు మూడు, కుటుంబ తగాదాల ఫిర్యాదులు రెండు, పరస్పర గొడవలకు సంబంధించి ఒక ఫిర్యాదు వచ్చినట్లు పేర్కొన్నారు.

500 మిలియన్ యూనిట్ల దాటిన విద్యుత్ ఉత్పత్తి



నవతెలంగాణ- ఆత్మకూర్

ప్రియదర్శని జూరాల ప్రాజెక్టులో ఆదివారం నాటికి 500 మిలియన్ యూనిట్లు విద్యుత్ ఉత్పత్తి దాటినట్లు ప్రాజెక్టు సూపరింటెండెంట్ ఇంజనీర్ సూరిబాబు సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టు నందు 5యూనిట్లలో 264.857 మిలియన్ యూనిట్లు, లోయర్ జూరాల ప్రాజెక్టులో 6 యూనిట్లలో 243.381 మిలియన్ యూనిట్ల విద్యుత్ ఉత్పత్తి అయినట్లు ఆయన పేర్కొన్నారు.

పీఎం బీమా యోజన పై బ్యాంకర్ల నిర్లక్ష్యం

- పాలసీలపై ప్రజలకు అవగాహన కల్పించాలి
- అభివృద్ధి, సంక్షేమ పథకాలను అధికారులు, బ్యాంకర్లు పకడ్బందీగా అమలు చేయాలి
- వనపర్తి జిల్లా దిశ చైర్మన్ డాక్టర్ మల్లు రవి



సమావేశంలో మాట్లాడుతున్న దిశ చైర్మన్, ఎంపీ మల్లు రవి

నవతెలంగాణ- వనపర్తి

పేదల అభ్యున్నతి, సంక్షేమానికి కేంద్ర ప్రభుత్వం చట్ట సభల్లో బిల్లు పెట్టి అమలు చేస్తున్న ప్రధాన మంత్రి జీవన్ జ్యోతి, ప్రధాన మంత్రి సురక్ష యోజన, అటల్ బీమా యోజన వంటి ముఖ్యమైన పథకాలపై ప్రజల్లో అవగాహన కల్పించకుండా లక్ష్యం సాధించడంలో బ్యాంకర్లు నిర్లక్ష్యం వహిస్తున్నాయని వనపర్తి జిల్లా దిశ కమిటీ చైర్మన్ నాగర్‌కర్నూల్ పార్లమెంట్ సభ్యుడు డాక్టర్ మల్లు రవి అన్నారు. సోమవారం జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో మల్లు రవి అధ్యక్షతన జిల్లా అభివృద్ధి సమన్వయ మరియు పర్యవేక్షణ కమిటీ (దిశ) సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మొదట బ్యాంకర్ల ద్వారా నిర్వహిస్తున్న కేంద్ర ప్రభుత్వ పథకాల అమలు వాటి లక్ష్య సాధనపై సమీక్ష నిర్వహించారు. ఒక్కో బ్యాంకుకు నిర్దేశించిన లక్ష్యాలు, సాధించిన అంశాల పై లీడ్ బ్యాంక్ మేనేజర్, బ్యాంక్ మేనేజర్లను అడిగి తెలుసుకున్నారు. ప్రధానమంత్రి జీవన్ జ్యోతి పథకానికి కేవలం సంవత్సరానికి రూ.430 కడితే 2 లక్షల జీవిత బీమా వస్తుందని, అదే ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన పథకంలో సంవత్సరానికి కేవలం రూ.20 చెల్లిస్తే ప్రమాదం జరిగినప్పుడు పాక్షిక అంగవైకల్యం ఏర్పడితే ఒక లక్ష రూపాయలు, శాశ్వత అంగ వైకల్యం ఏర్పడితే రూ. 2 లక్షల ఇన్స్యూరెన్స్ వస్తుందన్నారు. అటల్ బీమా యోజన పెన్షన్ స్కీం కింద నెలకు రూ.300 చెల్లిస్తే 60 సంవత్సరాల తర్వాత నెలకు 5వేల పెన్షన్ ఇవ్వడం జరుగుతుందన్నారు. ఇంత ముఖ్యమైన పథకాలను ప్రజలకు చెరవేయడంలో బ్యాంకులు పూర్తిగా నిర్లక్ష్యం వహించాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. ముద్ర రుణాలు, టర్మ్ లోన్, ప్రయారిటీ సెక్టార్, నాన్ ప్రయారిటీ సెక్టార్ వారీగా ఇవ్వాల్సిన రుణాలు సైతం నిర్దేశించిన లక్ష్యాలు సాధించలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. పంట రుణాలు సైతం బ్యాంకర్లు లక్ష్యం మేరకు రైతులకు ఇవ్వడం లేదని అసహనం వ్యక్తం చేశారు. వచ్చే దిశ సమావేశం నాటికి ప్రజలకు అవగాహన కల్పించి లక్ష్యాలు సాధించాలని ఆదేశించారు. ఎస్సీ సంక్షేమ శాఖ ద్వారా యువతకు, మహిళలకు స్వయం ఉపాధికి 80 శాతం సబ్సిడీతో 2021-22లో మంజూరైన రుణాలు ఇప్పటి వరకు గ్రౌండింగ్ కాకపోవడం పై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. 80 శాతం డబ్బు లు ప్రభుత్వం ద్వారా మంజూరు అయి బ్యాంకుల్లో డబ్బులు మూలుగుతున్న బ్యాంకులు ఇవ్వాల్సిన 20 శాతం ఇవ్వకుండా తాత్సారం చేయడం ఏంటని ప్రశ్నించారు. వారం రోజుల్లో సబ్సిడీ రుణాలు గ్రౌన్డింగ్ చేయాలని ఆదేశించారు. కొంతమంది బ్యాంక్ మేనేజర్లు సమావేశానికి గైర్హాజరు కావడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. గైర్హాజరు పై కలక్టర్‌కు సంజాయిషీ ఇవ్వాలని ఆదేశించారు. కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా పేద ప్రజల సంక్షేమం, అభివృద్ధి కొరకు అమలు చేస్తున్న పథకాలను అధికారులు, బ్యాంకర్లు సమన్వయంతో పని చేసి పకడ్బందీగా అమలు చేస్తే ప్రజలకు ఫలాలు అందుతాయని సూచించారు.

సమాజంలో కుల మత భేదభవాలు లేకుండా అందరికీ సమాన అవకాశాలు కల్పించేందుకు రాష్ట్రంలో అంతర్జాతీయ ప్రమాణాలతో 28 సమీకృత గురుకుల పాఠశాలలు ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. వనపర్తి జిల్లాలోని ప్రస్తుతం ఉన్న అన్ని గురుకుల పాఠశాలలు, వసతి గృహాల్లో విద్యార్థులకు అవసరమైన మేరకు మరుగుదొడ్లు, వాటి మరమ్మతులకు ప్రతిపాదనలు ఇవ్వాలని, ఎంపీ నిధులు మంజూరు చేసి మరుగుదొడ్ల నిర్మాణాలు, మరమ్మతులు పూర్తి చేయిస్తామని సూచించారు.

అనంతరం విద్యా, వైద్యం, గ్రామీణ అభివృద్ధి శాఖ, మిషన్ భగీరథ, పౌర సరఫరాల శాఖ, పంచాయతీరాజ్, విద్యుత్ శాఖపై సమీక్ష నిర్వహించారు. అన్ని గురుకుల పాఠశాలల్లో ఉన్న విద్యార్థుల ఖాళీలను భర్తీ చేసేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. పాఠశాలల్లో విద్యార్థుల నమోదు శాతం పెంచాలని, జీరో ఎన్రోల్మెంట్ ఉన్న పాఠశాలల్లో విద్యార్థులను నమోదు చేయించడానికి దిశ సభ్యులకు బాధ్యతలు అప్పగించారు. వనపర్తి జిల్లా నుండి మిల్లర్లు ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియాకు ఇవ్వాల్సిన బియ్యంపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. బియ్యం ఇవ్వని మిల్లర్ల నుండి డబ్బులు వసూలు చేయాలని సూచించారు. విద్యుత్ శాఖ పై సమీక్ష నిర్వహిస్తూ జిల్లాలో ఇళ్లపై నుండి వెళుతున్న విద్యుత్ తీగలు తొలగింపు, కొత్త ట్రాన్స్‌ఫార్మర్లు, విద్యుత్ సబ్ స్టేషన్ల అవసరం పై పూర్తి నివేదిక ఇవ్వాలని విద్యుత్ శాఖ ఎస్ఈని ఆదేశించారు. బీఎస్ఎన్ఎల్ శాఖ సమీక్ష సందర్భంగా జిల్లాలో సెల్ ఫోన్ సిగ్నల్ కు సమస్య రాకుండా కొత్త సెల్ టవర్లకు ప్రతిపాదనలు పంపించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో దాదాపు అన్ని శాఖల పై సంక్షిప్త సమీక్ష నిర్వహించారు. ఈ నెల 22న నాగర్ కర్నూలు జిల్లాలో నేషనల్ స్మాల్ ఇండస్ట్రీస్ ఒక రోజు వర్క్ షాప్ ఉంటుందని వనపర్తి జిల్లా సంబంధిత అధికారులు పాల్గొని వర్క్ షాప్‌ను విజయవంతం చేయాలన్నారు.

కలెక్టర్ ఆదర్శ్ సురభి మాట్లాడుతూ సంక్షేమ శాఖల ద్వారా సబ్సిడీ రుణాల గ్రౌండింగ్ పై నివేదిక ఇవ్వాలని, అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యేలు తూడి మేఘా రెడ్డి, జి.మధుసూదన్ రెడ్డి, డీసీసీబీ చైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డి, మైనార్టీ బోర్డు చైర్మన్ ఒబెదుల్లా కొత్వాల్, అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్, దిశ కమిటీ సభ్యులు కే.వీరయ్య, గంధం ఆంజనేయులు, చిన్నమ్మ థామస్, వెంకటేష్, శంకర్ నాయక్, ధనలక్ష్మి, డీఆర్డీఏ పీడీ ఉమాదేవి, జిల్లా అధికారులు, లీడ్ బ్యాంక్ మేనేజర్ కౌశల్ కిషోర్ పాండే , బ్యాంకర్లు తదితరులు పాల్గొన్నారు.

సాధారణ ప్రసవాలకు ప్రాధాన్యతనివ్వాలి

- డీఎంహెచ్ఓ జయచంద్రమోహన్



ప్రసవానికి వచ్చిన వారితో మాట్లాడుతున్న డీఎంహెచ్ఓ

నవతెలంగాణ- వనపర్తి

ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రసవానికి వచ్చే మహిళలకు సాధారణ కాన్పులు చేయడానికి ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ జయచంద్ర మోహన్ వైద్యాధికారులకు సూచించారు. కొత్తకోట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆయన సోమవారం సందర్శించారు. ఈ సందర్భంగా రోగులతో మాట్లాడారు. కమాలోద్దీన్‌పూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు డాక్టర్ సౌజన్య రెండవ కాన్పు సాధారణ ప్రసవం చేయించుకున్నందుకు డాక్టర్‌ను ఆయన అభినందించారు. జిల్లాలోని ప్రజలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో సాధారణ ప్రసవాలకు కావలసిన అన్ని మౌలిక సౌకర్యాల వసతులు ఉన్నాయని, ఈ వసతులను ఉపయోగించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పీహెచ్‌సీ డాక్టర్ ఆసియా, సూపర్ వైజర్ ప్రమీల, ఆరోగ్య కేంద్రం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రోగులకు పండ్లు పంపిణీ



రోగులకు పండ్లు అందజేస్తున్న డాక్టర్ దీపిక

నవతెలంగాణ-వనపర్తి

ప్రపంచ హాస్పైస్ అండ్ వ్యాలియేటివ్ కేర్ దినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం వనపర్తి జిల్లా ఆస్పత్రిలోని పాలియేటివ్ కేర్ యూనిట్‌లో వైద్యాధికారి దీపిక ఆధ్వర్యంలో రోగులకు పండ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ సంవత్సరం ప్రతి ఒక్కరి జీవితం అంతట సమగ్ర సంరక్షణలో భాగంగా వ్యాలియేటివ్ కేర్‌ను బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎన్సీడీ ప్రోగ్రాం కోఆర్డినేటర్లు శ్రీనివాస్ కొండ, మహేశ్వర చారి, వ్యాలేటివ్ కేర్ సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా మున్సిపల్ చైర్‌పర్సన్ జన్మదిన వేడుకలు



కేక్‌కట్ చేస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ గాయత్రి రవికుమార్ యాదవ్

నవతెలంగాణ- ఆత్మకూర్

ఆత్మకూరు మున్సిపాలిటీ చైర్ పర్సన్ గాయత్రి జన్మదిన వేడుకలు సోమవారం మక్తల్ మాజీ శాసనసభ్యుడు చిట్టెం రామ్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి మిఠాయిలు పంచుకొని శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

క్రీడాకారుడికి సన్మానం



క్రీడాకారుడిని సన్మానిస్తున్న నాయకులు

నవతెలంగాణ- ఆత్మకూర్

అమరచింత పట్టణంలో దేవీ నవరాత్రుల సందర్భంగా నిర్వహించిన క్రికెట్ ప్రీమియర్ లీగ్‌లో బెస్ట్ బౌలర్‌గా ఎంపికైన ఎస్.పీటర్‌ను సోమవారం కాంగ్రెస్ నాయకులు సత్కరించి క్రికెట్ డ్రెస్ అందజేశారు. ఈ కార్యక్రమంలో అమరచింత మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మహేందర్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు అరుణ్ కుమార్, ఎస్సీ సెల్ నాయకులు శ్యామ్, తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు ఆర్థిక సాయం

నవతెలంగాణ -వనపర్తి

వనపర్తి జిల్లా కేంద్రంలో చనిపోయిన వారి కుటుంబాలకు సోమవారం ఎమ్మెల్యే మేఘారెడ్డి సంతాపం ప్రకటించి ఆర్థిక సాయం అందజేశారు. పట్టణంలోని 12వ వార్డు వడ్డేవాడ కు చెందిన లక్ష్మయ్య ఆదివారం మృతి చెందాడు విషయం స్థానిక కాంగ్రెస్ నాయకులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లగా ఆయన ఆదేశాల మేరకు వనపర్తి పట్టణ అధ్యక్షుడు చీర్ల విజయ చందర్ ద్వారా ఆర్థిక సాయం అందజేశారు. వెంగళరావు కాలనీకి చెందిన పాండురంగ గౌడ్ సోమవారం మృతి చెందగా స్థానిక కాంగ్రెస్ నాయకులు ఓబీసీ జిల్లా అధ్యక్షుడు కోట్లరవి ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లగా ఆర్థిక సాయం అందజేశారు. పట్టణంలోని 15వ వార్డుకు చెందిన చెన్ను భాయ్ సోమవారం మరణించారు. ఈ విషయాన్ని కాంగ్రెస్ నాయకులు రఘు యాదవ్ వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డికి సమాచారం ఇవ్వగా ఎమ్మెల్యే ఆదేశాల మేరకు వనపర్తి పట్టణ అధ్యక్షులు చీర్ల విజయ చందర్ ద్వారా రూ. 5వేలు ఆర్థిక సాయం అందజేశారు. ఆయా కార్యక్రమాల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఓబీసీ జిల్లా అధ్యక్షులు కోట్ల రవి, టీపీసీసీ వనపర్తి అసెంబ్లీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ ద్యార పోగు వెంకటేష్, ఓబీసీ పట్టణ అధ్యక్షులు బొంబాయి మన్నెంకొండ, రఘు యాదవ్, జి.సురేష్, కిరణ్, దిలీప్, శివకుమార్, అఖిల్ గౌడ్, నందిమల్ల శివ కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రొ.సాయిబాబ మృతిపై వామపక్ష నాయకుల సంతాపం



ఆత్మకూరులో సాయిబాబ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న వామపక్ష నాయకులు

నవతెలంగాణ- ఆత్మకూర్

ప్రొఫెసర్ సాయిబాబ మృతిపై వామపక్ష నాయకులు సంతాపం ప్రకటించారు. ఈ సందర్భంగా సోమవారం సీపీఎం, సీపీఐ నాయకులు ఆత్మకూరు పట్టణంలోని గాంధీ చౌక్‌లో సాయిబాబ చిత్రపటాన్ని ఏర్పాటు చేసి పూలదండ వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వామపక్ష నాయకులు మాట్లాడుతూ సమాజంలో అణిచివేయబడ్డ వర్గాలైన ఆదివాసీలు, ఎస్సీ, ఎస్టీలు, పేద ప్రజల హక్కుల కోసం నిరంతరం పోరాడిన వ్యక్తి సాయిబాబ అని కొనియాడారు. అటువంటి వ్యక్తిపై దేశద్రోహం చటాన్ని ప్రయోగించి చేయని నేరానికి పది సంవత్సరాలు జైలులో వేశారని దుయ్యబట్టారు. భారత దేశ రక్షణ కోసం నిరంతరం ప్రజలు హక్కులను ప్రశ్నించే వాళ్లను జైల్లో పెట్టి నిర్బంధించి, ఎన్‌కౌంటర్ పేరుతో హత్య చేయడం దారుణమన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా నాయకుడు మహమ్మద్, సీపీఐ జిల్లా కార్యదర్శి విజయరాములు, జిల్లా నాయకులు రాబర్ట్, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు శ్రీహరి, సీపీఐ (ఎంఎల్) మాస్‌లైన్ జిల్లా నాయకులు ప్రసాద్, లక్ష్మీ నారాయణ శెట్టి, సీఏస్ శెట్టి, భరత్, మండల నాయకులు వెంకటన్న, కురుమన్న పాల్గొన్నారు.



అమరచింతలో సాయిబాబ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న వామపక్ష నాయకులు

అమరచింత పట్టణంలోని సీపీఐ జెండా కట్ట వద్ద పార్టీ జిల్లా కార్యదర్శి విజయరాములు ఆధ్వర్యంలో ప్రొఫెసర్ సాయిబాబా మృతికి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హక్కులపై ప్రశ్నిస్తున్న మేధావులు, గొంతుకలపై బీజేపీ ప్రభుత్వం ఉక్కుపాదం మోపుతుందని ఆరోపించారు. ఆదివాసుల హక్కుల కోసం పోరాడుతున్న వారిపై నక్సలైట్ల ముద్ర వేసి నిర్బంధాల గురి చేస్తున్నారని అన్నారు. ఇదే పద్ధతిలో వరవరరావు జైల్లో, పాత్రికేయులు గౌరీ లంకేశ్వర్‌ను చంపారని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి అబ్రహం, పట్టణ కార్యదర్శి భాస్కర్, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి కుతుబ్, డీహెచ్పీఎస్ జిల్లా అధ్యక్షుడు రవీందర్, శ్యాంసుందర్, ఎర్రన్న, తదితరులు పాల్గొన్నారు.

పొలాల్లో విద్యుత్ కంచె ఏర్పాటు చేయొద్దు

- ఎస్పీ రావుల గిరిధర్

నవతెలంగాణ- వనపర్తి

జిల్లాలోని రైతులు పంటలను రక్షించుకునేందుకు ఏర్పాటు చేసుకున్న కంచెలకు విద్యుత్ కనెక్షన్లు ఇవ్వరాదని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ సోమవారం ఒక ప్రకటనలో రైతులకు సూచించారు. అడవి జంతువుల బారి నుంచి పంటలకు రక్షణగా ఏర్పాటు చేసుకున్న విద్యుత్ కంచెల ద్వారా అమాయకులైన ప్రజలు, పశువులు ప్రమాదం బారిన పడి మృత్యువాత పడుతున్నారన్నారు. వనపర్తి జిల్లాలో పోలీసుల హెచ్చరికను పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా రైతులు తమ ఇష్టానుసారంగా విద్యుత్ కంచెలు ఏర్పాటు చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. పొలాలకు విద్యుత్ కంచెలు ఏర్పాటు చేసుకొని ఇబ్బందులకు గురికావద్దని ఎస్పీ హెచ్చరించారు.

ఎస్పీని కలిసిన పోక్సో కోర్టు పీపీ

వనపర్తి జిల్లా పోక్సో కోర్టులో ప్రభుత్వం నియమించిన పబ్లిక్ ప్రాసిక్యూటర్ శ్రీనివాసచారి జిల్లా కోర్టు పబ్లిక్ ప్రసిక్యూటర్ గోపాల్ రెడ్డితో కలిసి సోమవారం పోలీసు కార్యాలయంలో ఎస్పీ రావుల గిరిధర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్క అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ పబ్లిక్ ప్రాసిక్యూటర్లకు అభినందనలు తెలిపి మాట్లాడారు. ప్రభుత్వ పరంగా బాధితులకు అండగా పబ్లిక్ ప్రాసిక్యూటర్లు జిల్లా పోలీస్ అధికారులు, కోర్టు కానిస్టేబుల్ సమ న్వయంతో వారి తరుపున వాదనలు వినిపించి శిక్షల శాతం పెంచి బాధితులకు భరోసా కల్పించాలని సూచించారు.

మెడిసిన్ విద్యార్థికి సన్మానం



విద్యార్థి సాకేత్‌ను సన్మానిస్తున్న మాజీ జెడ్పీటీసీ కృష్ణయ్యయాదవ్

నవతెలంగాణ- మదనాపురం

మదనాపురం మండలంలోని తిర్మలాయపల్లె గ్రామానికి చెందిన గడ్డ మీది లావణ్య రాములు కుమారుడు సాకేత్ ఇటీవల మెడిసిన్‌లో సీటు సాధించాడు. సోమవారం మాజీ జెడ్పీటీసీ కృష్ణయ్య యాదవ్, బీఆర్ఎస్ నాయకులు విద్యార్థి సాకేత్‌ను అభినందించి సత్కరించారు. ఎంబీబీఎస్‌లో ప్రతిభ చాటి గ్రామానికి మంచి పేరు తేవాలని ఆకాక్షించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ శ్రావణ్ కుమార్‌రెడ్డి, మాజీ సర్పంచులు రాం నారాయణ, కోట్ల తిరుపతయ్య, పట్టణ అధ్యక్షుడు ఆవుల బాలకృష్ణ, మండల యూత్ ప్రధాన కార్యదర్శి రవికుమార్, మేకల రమేష్, క్రాంతి, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు మనోజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

చట్టాలపై అవగాహన ఉండాలి

- డిఫెన్స్ లీగల్ ఎడ్ కౌన్సిల్ ఉత్తరయ్య



సదస్సులో మాట్లాడుతున్న డిఫెన్స్ కౌన్సిల్ ఉత్తరయ్య

నవతెలంగాణ-వనపర్తి

సమాజంలోని వయోజనులంతా చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని డిఫెన్స్ లీగల్ కౌన్సిల్ జి.ఉత్తరయ్య సూచించారు. జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ ఆధ్వర్యంలో సవాయిగూడెం గ్రామంలో సోమవారం న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉత్తరయ్య మాట్లాడుతూ నిషేధ భూములు, లావుని పట్టా భూముల చట్టాలపై, మోటార్ వెహికల్ చట్టాలపై అవగాహన కల్పించారు. తల్లిదండ్రులు తమ పిల్లలకు వాహనాలు ఇచ్చేటప్పుడు జాగ్రత్త వహించాలని లేనిపక్షంలో వారిపై క్రిమినల్ కేసులు అయిన తర్వాత ప్రభుత్వ ఉద్యోగాలకు అనర్హులయ్యే అవ కాశం ఉందని సూచించారు. బంగారు భవిష్యత్తును చేతులారా మనమే నాశ నం చేసిన వాళ్లం అవుతామని తెలి యజేశారు. డిఫెన్స్ కౌన్సిల్ శ్రీదేవి మాట్లాడుతూ సైబర్ క్రైమ్స్, వేక్‌అప్ గురించి తెలియజేస్తూ అత్యాశకు పో యి తమ డబ్బులు పోగొట్టుకోకూ డద ని సూచించారు. నేటి యువత ఆన్లైన్ గేమ్స్‌కు బానిసలై తల్లిదండ్రుల వద్ద డబ్బులను తీసుకుని పోగొట్టుకుంటున్నారని, ఇది మంచి పద్ధ తి కాదన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ జగదీశ్వర్ రెడ్డి, గ్రామ పెద్దలు లోకదా లత్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ అధికారంలో కొలువుల పండుగ



ఉపాధ్యాయురాలిని సన్మానిస్తున్న కాంగ్రెస్ నాయకులు

నవతెలంగాణ - మదనపురం

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వంలో కొలువుల పండుగ జరుపుకొంటున్నామని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు రావుల కరుణాకర్‌రెడ్డి అన్నారు. కొత్తకోట మండలం కానాయపల్లి గ్రామానికి చెందిన లక్ష్మి, మంజుల ఈటీవల టీచర్ పోస్టులు సాధించారు. సోమవారం కరుణాకర్‌రెడ్డి లక్ష్మీ, మంజులను అభినందించి సన్మానించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైందన్నారు. విద్యార్థులను చక్కటి ప్రయోజకులుగా తీర్చిదిద్దాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ గోకర య్య, మాజీ ఎంపీటీసీ సంజీవుడు, కాంగ్రెస్ మండల యూత్ అధ్యక్షుడు కరాటే శివయాదవ్, బాలయ్య, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

ట్రాక్టర్‌ను వెంబడించిన నాగుపాము



నవతెలంగాణ- వనపర్తి

మినుములు విత్తడానికి ట్రాక్టర్‌తో పొలం దున్నిస్తున్న రైతు, ట్రాక్టర్ డ్రైవ ర్‌ను నాగుపాము బుసలుకొడుతూ వెంబడించిన ఘటన పాన్‌గల్ మండలం చింతకుంటలో చోటు చేసుకున్నది. బాధితులు, సాగర్ స్నేక్ సొసైటీ అధ్యక్షుడు కృష్ణ సాగర్ తెలిపిన వివరాల మేరకు.. చింతకుంట గ్రామ సమీపంలోని తన పొలంలో మిను ములు విత్తడానికి రైతు శివమ్మ కోట్ల రాములుకు చెందిన ట్రాక్టర్‌తో దున్నిస్తోంది. ఈ క్రమంలో ఒక్కసారిగా బుసలు కొడుతూ నాగు పాము ట్రాక్టర్‌ను వెంబడిస్తూ ట్రాక్టర్‌ను ముందుకు వెనకకు వెళ్లనివ్వకుండా అడ్డుకుంది. దీంతో భయాందోళనకు గురైన రాము, శివమ్మ స్థానికులకు సమాచారం ఇవ్వగా వారు స్నేక్ సొసైటీ అధ్యక్షుడు కృష్ణసాగర్‌కు సమాచారమిచ్చారు. దీంతో ఆయన హుటాహుటిగా అక్కడికి చేరుకొని పాము ట్రాక్టర్‌ను వెంబడించడాన్ని పరిశీలించి బుసలు కొడుతున్న పామును చాక చక్యంగా పట్టుకున్నాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆకలితో ఉన్న పాములు శబ్దాలు చేయడం, ఆహారం సంపాదించడం పైనే దృష్టి సారిస్తాయని తెలిపారు. నాగుపాము తన గుడ్లు, పిల్లలను ఎవరైనా చంపడానికి ప్రయత్నిస్తున్న సమయంలో బుసలు కొడుతూ అడ్డుకుంటాయన్నారు. పట్టుకున్న పామును అడివిలో వదిలి పెట్టనున్నట్లు ఆయన తెలిపారు.

విలీన సభ గోడపత్రిక విడుదల

నవతెలంగాణ- ఆత్మకూరు

హైదరాబాద్ సుందరయ్య విజ్ఞానకేంద్రంలో ఈ నెల 20వ తేదీన నిర్వహించే ఇఫ్టూ విలీన సభ గోడపత్రికను సోమవారం అమరచింత మండల కేంద్రంలో సంఘం నాయకులు విడుదల చేశారు. ఈ సందర్భంగా ఇఫ్టు జిల్లా కోశాధికారి సి. రాజు, సీపీఐ ఎంఎల్ మాస్‌లైన్ మండల కార్యదర్శి కె.రాజన్న, ఇఫ్టు జిల్లా నాయకులు సామెలు మాట్లాడుతూ 1978లో ఇఫ్టు ఏర్పడిందన్నారు. నాటి నుండి నేటి వరకు ఐఎఫ్‌టీయూ అనుబంధంగా వివిధ కార్మిక సంఘాలను నిర్మా ణం చేసి,26 రకాల కార్మికుల చట్టబద్ధ యూనియన్లు అనుబంధం చేశామన్నారు. ఈ నెల 20న హైదరాబాద్‌లో జరిగే విలీన సభకు కార్మికులు అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఇఫ్టు జిల్లా నాయకులు భక్తరాజు, నాయకులు కే. ప్రేమరత్నం, బాలస్వామి, రాంచంధర్‌జీ, జిలాని, సత్యన్న, నరసింహ, తదితరులు పాల్గొన్నారు.

గ్రామ పంచాయతీలకు నిధులు విడుదల

• డివిజనల్ పంచాయతీ అధికారి వెంకట ప్రసాద్

నవ తెలంగాణ అచ్చంపేట



గ్రామ పంచయతీలకు సర్పంచులు లేక తొమ్మిది నెలలు గడుస్తుంది. ప్రత్యేక అధికారుల పర్యవేక్షణలో పాలన నడుస్తుంది. నిధులు లేక నిర్వహణ భారంతో ఇబ్బం దులు పడుతున్న గ్రామ పంచాయతీలకు ప్రభుత్వ నిధులు విడుదల చేసి ఊరట కలిగించింది. స్వచ్ఛతనం పచ్చదనం, మల్టీపర్పస్ వర్కర్ల వేతనాలు, ట్రాక్టర్ కిస్తీలకు సంబంధించిన నిధులను గ్రామపంచాయతీల ఖాతాలో జమ చేసినట్లు అచ్చంపేట డివిజన్ పంచాయతీ అధికారి వెంకట ప్రసాద్ సోమవారం నవతెలంగాణతో తెలిపారు. ప్రభుత్వం సూచించిన విధానం ప్రకారం నిధులను చెల్లించాలని ఆయా గ్రామ పంచాయతీల కార్యదర్శులకు సూచించారు. అచ్చంపేట మండలంలో 38 గ్రామ పంచాయతీలకు సంబంధించి రూ.43లక్షల38 వేల 529, అమ్రాబాద్ మండలానికి 20 గ్రామ పంచాయతీలకు సంబంధించి రూ.28లక్షల 70,492, బల్మూరు మండలంలో 23 గ్రామ పంచయతీలకు రూ.24 లక్షల 64వేలు, లింగాల మండలంలో 23 గ్రామ పంచాయతీలకు రూ 27 లక్షల,72288, ఉప్పునుంతల మండలంలో 27 గ్రామ పంచాయతీలకు రూ.28, లక్షల 45,968, పదర మండలంలో 10 గ్రామ పంచాయతీలకు రూ.10 లక్షల 21 607, నిధులు మంజూరు అయినట్లు ఆయన తెలిపారు.

కేఎల్ఐ కాల్వలో పడి వ్యక్తి మృతి

నవతెలంగాణ బిజినేపల్లి

మండలంలోని మంగనూరు గ్రామ శివారులోని కె ఎల్ ఐ కెనాల్ నందు నంది వడ్డేమాన్ గ్రామానికి చెందిన రాములు (35). బైకుపై గౌరారం గ్రామానికి వెళుతుండగా మంగనూరు శివారు దగ్గర రోడ్డు మీద ఉన్న డివైడర్ ని కొట్టుకొని కెనాల్ లో పడ్డాడు. సోమవారం ఉదయం నుంచి ఫైర్ సిబ్బందికి సహాయంతో కెనాల్ నందు గాలించి మృతుడిని గుర్తించడం జరిగింది. ఇట్టి విషయంపై స్థానిక ఎస్సై నాగ శేఖర్ రెడ్డి కేసు నమోదు చేశారు.

ఘనంగా సద్దుల బతుకమ్మ సంబరాలు..

• బతుకమ్మలతో బారులు తీరిన ఆడపడుచులు



నవతెలంగాణ - ఊరుకొండ

ఊరుకొండ మండల కేంద్రంలో సద్దుల బతుకమ్మ సంబరాలు మహిళా మణులు అత్యంత భక్తి శ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. సోమవారం ఊరుకొండ మండల కేంద్రంలో ఆడపడుచులు బతుకమ్మలను గడ్డిపూలు, తంగేడు పూలు, బంతిపూలు, చామంతులు, గులాబీలు, రకరకాల రంగురంగుల పూలతో శోభాయమనంగా అలంకరించుకొని.. బతుకమ్మలను తలపై ఉంచుకొని గ్రామంలోని పురవీధుల గుండా బొడ్డెమ్మలు వేస్తూ బారులు తీరారు. అనంతరం గ్రామంలోని భ్రమరాంబ దేవాలయంలో బతుకమ్మలు ఉంచి బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో అంటూ.. బొడ్డెమ్మలు వేశారు. మహిళలందరూ బతుకమ్మలాతో ఊరేగింపుగా వెళ్లి చెరువులో నిమజ్జనం చేశారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు, ప్రజలు, యువకులు, యువతులు, చిన్నారులు, తదితరులు పాల్గొన్నారు.

గృహప్రవేశానికి మాజీ ఎంపీపీ హాజరు

నవతెలంగాణ పెద్దకొత్తపల్లి



మండల కేంద్రంలో మాజీ ఎంపీటీసీ, మండల యువ నాయకులు దండు నరసింహ సోదరుల గృహప్రవేశానికి మాజీ ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్, టీపీసీసీ సభ్యులు చింతలపల్లి జగదీశ్వరరావు, డాక్టర్ పగిడాల శ్రీనివాసులు దండు నరసింహ ఆహ్వానం మేరకు హాజరైనారు.అనంతరం దండు నరసింహ కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు.మండల కాంగ్రెస్ పార్టీ తగిలి కృష్ణయ్య, మాజీ జిల్లా గ్రంథాలయ చైర్మన్ నాగపురి విష్ణు, సింగిల్ విండో చైర్మన్ బుడుగు శ్రీనివాస్ యాదవ్, వైస్ చైర్మన్ మెరుగు రాజు, సిపిఐ నాయకులు కందాల రామకృష్ణ, మాజీ జెడ్పిటిసి మేకల గౌరమ్మ చంద్రయ్య యాదవ్, స్థానిక సర్పంచ్ ఆదెర్ల వెంకటేశ్వర్ రెడ్డి, కృష్ణవేణి రాముడు, నాగమ్మ కురుమయ్య, ఎంపీటీసీలు రవికుమార్, శశికళ శివశంకర్, భద్ర నాయక్, కాస్ రెడ్డి అశోక్ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్లు మేకల మల్లేష్ యాదవ్, మషన్నమల్లేష్ యాదవ్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ముచ్చబోతు శంకర్,అజయ కుమార్,మల్లేష్,దస్తగిరి గాదరి చంద్రశేఖర్ వివిధ పార్టీల నాయకులు, శ్రేయోభిలాషులు తదితరులు పాల్గొన్నారు.

నక్కలపల్లి గ్రామంలో ఆటలపోటీలు.



నవతెలంగాణ పెద్దకొత్తపల్లి

దసరా పండుగను పురస్కరించుకొని మండల పరిధిలోని నక్కలపల్లి గ్రామంలో కబడ్డీ, వాలీబాల్, బతుకమ్మ పోటీలను మాజీ ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్ అనుచరులు ఆయన సూచన మేరకు నిర్వహించి బహుమతుల ప్రధానం చేశారు. కబడ్డీ, వాలీబాల్ పోటీలలో గెలుపొందిన మొదటి విజేతలైన వారికి 2000 రూపాయలను, రెండో విజేతలైన వారికి 1500 రూపాయలను, మూడో విజేతలైన వారికి 500 రూపాయలను గ్రామ మాజీ ఉపసర్పంచ్ మేకల మల్లేష్ యాదవ్ మాజీ తన సొంత ఖర్చులతో ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్ యువసేన నాయకుల తో కలసి బహుమతుల ప్రధానం చేశారు. అలాగే బొడ్డెమ్మ పండుగ సందర్భంగా మహిళలకు రంగురంగుల పూలతో అందంగా తయారు చేసిన బొడ్డమ్మలకు మాజీ సర్పంచ్ మేకల యాదవ్ 12 మంది మహిళలకు 500 రూపాయల చొప్పున అందజేశారు. అలాగే మాజీ ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్ సహాయ సహకారాలతోఐమాక్స్ లైట్లు ఏర్పాటు చేసి కొత్త శోభను తెచ్చారు . తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం నిర్వహించిన ఉద్యోగ నోటిఫికేషన్ నియామకలలో నక్కలపల్లి గ్రామం నుండి కుమార శివ శంకర్ గారికి స్కూల్ అసిస్టెంట్ మరియు హాస్టల్ వార్డెన్ పోస్టు లో ఉద్యోగం సంపాదించి కన్న తల్లితండ్రులకు మరియు గ్రామానికి మంచి పేరు తీసుకోచ్చినందుకు గ్రామం మాజీ ఉప సర్పంచ్ మేకల మల్లేష్ గారు శాలువాతో సన్మానించారు. అ ఈ కార్యక్రమం గ్రామం కాంగ్రెస్ పార్టీ నాయకులు బొల్లె ఈశ్వరయ్య,కొత్త రవీందర్ రెడ్డి,మొట్టే శేఖర్,చింతకుంట ఆనంద్ వార్డ్ మెంబెర్ మొట్టే కుర్మయ్య, కాళ్ళ స్వాములు,వార్డ్ మెంబెర్ మొట్టే సుధాకర్,చింతకుంట భాస్కర్, బండి సుబ్బయ్య, కుమార బాలరాజు, శివ,మల్లేష్ వెంకటయ్య దస్తగిరి, రాజు తదితరులు పాల్గొన్నారు.

పట్టణ సుందరీకరణకు ప్రాధాన్యత

• 22,23వ వార్డులో శంకుస్థాపనలు

నవ తెలంగాణ కందనూలు



జిల్లా కేంద్రమైన పట్టణాన్ని సుందరీకరణ చేసేందుకు అధిక ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని అందులో భాగంగానే పలు కాలనీలలో సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపనలు చేయడం జరిగిందని ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి తెలిపారు సోమవారం సాయంత్రం మునిసిపాలిటీ పరిధిలోని 22,23వ వార్డులో రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు అనంతరం కాలనీవాసులు ఎమ్మెల్యేతో పాటు కౌన్సిలర్లను సన్మానించారు.అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గతంలో ప్రభుత్వం పరిపాలన అనుమతులు లేకుండానే కొన్ని రోడ్డులు వేయడం జరిగిందని, కాంట్రాక్టర్లకు బిల్లులు రాకపోవడంతో పనులను మధ్యలోనే నిలిపి వేయడం జరిగిందని అన్నారు. పట్టణ అభివృద్ధికి ప్రణాళికలతో ముందుకు సాగుతున్న తాను నిధుల మంజూరు తోనే సిసి రోడ్డు పనులను ప్రారంభించడం జరుగుతుందని గుర్తు చేశారు. పట్టణంలో ప్రజల సమస్యలు పరిష్కరించడం లక్ష్యంగా తాను పనిచేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ తీగల సునీంద్ర ,కౌన్సిలర్లు శ్రీనివాసులు ,నిజాముద్దీన్ ,బచ్చన్న యాదవ్ ,పద్మమ్మ ,సుల్తాన్ ,శ్రీనివాసులు కాలనీవాసులు పాల్గొన్నారు.

ప్రజావాణికి 43 ఫిర్యాదులు

• ప్రజావాణి ఫిర్యాదులను పరిష్కరించాలి.
• జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ కె సీతారామారావు



నవతెలంగాణ కందనూలు

నాగర్ కర్నూల్ జిల్లా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కి వివిధ శాఖలకు చెందిన 43 ఫిర్యాదులు వచ్చాయని జిల్లా అదనపు కలెక్టర్ కే సీతారామారావు తెలిపారు. జిల్లాకు చెందిన ప్రజలు వివిధ ప్రాంతాల నుంచి తమ సమస్యల పరిష్కారానికి ఎంతో నమ్మకంతో ప్రజావాణి కి వచ్చి తమ సమస్యలను ఫిర్యాదు రూపంలో మనకు తెలియచెప్పుతారని అందుకు జిల్లాలో ఉన్న ప్రతి అధికారి స్పందించి వారి యొక్క సమస్యలను పరిష్కారమయ్యేటట్లు చూడాలని , ప్రజల యొక్క సమస్యలను వీలైనంత త్వరగా పరిష్కరించి జిల్లాకు మంచి పేరు తేవాలని ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ కె సీతారామారావు అధికారులను ఆదేశించారు. ప్రజావాణికి వచ్చిన ఫిర్యాదుల్లో ధరణి సమస్యలపై 20 ఫిర్యాదులు రాగా, రెవెన్యూ శాఖకు సంబంధించి 13 ఫిర్యాదులు, జిల్లా వ్యవసాయ శాఖకు సంబంధించి 3 ఫిర్యాదులు జిల్లా విద్యాశాఖకు సంబంధించి 2 ఫిర్యాదులు, ఏ డి ఎస్ ఎల్ ఆర్,ఎలక్ట్రిసిటీ, ఎల్ డి ఎం, డి డబ్ల్యు ఓ, ఐటీడీఏ శాఖలకు సంబంధించి ఒక్కొక్క ఫిర్యాదులు అందాయి.ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఏవో చంద్రశేఖర్ , వివిధ శాఖలకు చెందిన జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

పోలీస్ ప్రజావాణిలో 14 ఫిర్యాదులు

నవ తెలంగాణ నాగర్ కర్నూల్ రూరల్



నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని ఎస్పీ కార్యాలయంలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమానికి జిల్లాలోని పలు ప్రాంతాల నుండి14 మంది ఫిర్యాదు దారులు వచ్చారు. భూమి పంచా యతీల సమస్య - 10, వ్యక్తిగత సమస్యల న్యాయం కోసం -03, భార్యాభర్తల మధ్య సమస్యది -01. వచ్చిన ఫిర్యాదు దారులతో జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. ఫిర్యాదుదారుల సమస్యలను పరిశీలించి త్వరితగతిన పరిష్కరించాలని పోలీసు అధికారులను ఎస్పీ ఆదేశించారు.

నూతన ఉపాధ్యాయులకు కౌన్సెలింగ్ ద్వారా పాఠశాలల కేటాయింపు

• డీఈవో గోవిందరాజులు



నవ తెలంగాణ కందనూలు

నాగర్ కర్నూలు జిల్లాకు నూతనంగా ఎంపికై వచ్చిన ఉపాధ్యాయులకు మంగళవారం కౌన్సెలింగ్ నిర్వహించి జిల్లాలో ఉపాధ్యాయ ఖాళీల ఆధారంగా అవసరమైన పాఠశాలలకు నూతన ఉపాధ్యా యుల ను భర్తీ చేయనున్నట్లు నాగర్ కర్నూల్ డి ఈ ఓ గోవిందరాజులు సోమవారం సాయంత్రం ఒక ప్రకటనలో తెలిపారు. ఎస్జిటి 2024 లో సెలెక్ట్ కాబడి ఈనెల 9' వ తేదీన హైదరాబాదులో రాష్ట్ర ముఖ్య మంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి గారి చేతుల మీదుగా నియామక ఉత్తర్వులు అందుకున్న నూతన ఉపాధ్యాయులు మంగళవారం అనగా ఈనెల15వ తేదీన నాగర్ కర్నూల్ సమీకృత జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించ బోయే ఉపాధ్యాయ కౌన్సెలింగ్ కు ఉదయం 9.00 గంటలకు ఎంపిక కాబడి నియామక పత్రాలు అందుకున్న నూతన ఉపాధ్యాయులు తమతమ సర్టిఫికెట్స్ తో పాటు ఒరిజినల్ ఆర్డర్ కాపీని తీసుకొని నిర్ణీత సమయంలో హాజరు కాగలరని ఆయన సూచించారు. నాగర్ కర్నూల్ జిల్లాకు నూతనంగా ఎంపికై మొత్తం 210 మంది నూతన ఉపాధ్యాయులను జిల్లాలో ఖాళీల ఆధారంగా అవసరమైన విద్యార్థుల సంఖ్యను ప్రామాణికం ఆధారంగా పాఠశాలలకు ఉపాధ్యాయుల భర్తీ ప్రక్రియను నిర్వహించనున్నట్లు డీఈవో తెలిపారు. 129 మంది ఎస్జిటి ఉపాధ్యాయులు, 13 మంది భాష పండితు ఉపాధ్యాయులు, 66 మంది వివిధ సబ్జెక్టుల స్కూల్ అసిస్టెంట్ ఉపాధ్యాయులు, ఇద్దరు వ్యాయామ ఉపాధ్యాయులకు ఖాళీగా ఉన్న ఆయా పోస్టుల భర్తీ ప్రక్రియను జిల్లా డీఎస్సీ సెలక్షన్ కమిటీ చైర్మన్, కలెక్టర్ బాదావత్ సంతోష్ గారి అధ్యక్షతన నిర్వహించనున్నట్లు నాగర్ కర్నూల్ జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ ఎం. గోవిందరాజులు నేడు ఒక ప్రకటనలో తెలిపారు.

'పని వేళలు పట్టని అధికారులు'

నవ తెలంగాణ -నాగర్ కర్నూల్ రూరల్



నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని విద్యుత్ శాఖ కార్యాలయ ఉన్నతాధికారులు తమ విధులను నిర్లక్ష్యంగా నిర్వహిస్తున్నారని బీఎస్పీ జిల్లా అధ్యక్షులు బోనాసి రామచందర్ ధ్వజమెత్తారు. మధ్యాహ్నం వేల అవుతున్న డీఈ, ఏడీఈ లు ఆఫీసుకు రాకపోవడం బాధ్యతారాహిత్యం అన్నారు. ఏ ఈ గోపాల్ రెడ్డి, చందుపట్ల గ్రామానికి చెందిన దళిత మహిళ కిష్టమ్మ ఇంటి కరెంటు బిల్లు విషయంలో ఆమె పేదరికాన్ని, కులాన్ని అవమానించేలా మాట్లాడడం తగదని, అది తన వృత్తి ధర్మం కూడా కాదని అన్నారు. ఈ సందర్భంగా సోమవారం బహుజన సమాజ్ పార్టీ (బీఎస్పీ) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో విద్యుత్ శాఖ డీఈ కార్యాలయం ముందు ధర్నా చేపట్టారు. శాఖాపరమైన చర్యలు తీసుకోకపోతే డి ఈ కార్యాలయం ముందు పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమం చేపడతామని హెచ్చరించారు. ఈ సందర్భంగా అసెంబ్లీ ఇన్చార్జి కొత్తపల్లి కుమార్ మాట్లాడుతూ.. ఆంధ్రుల పాలన వద్దనే తెలంగాణ రాష్ట్రం తెచ్చుకుంటే, తెలంగాణ రాష్ట్రంలో కూడా ఆంధ్ర ఉద్యోగుల పెత్తనం చెలాయించడం శోచనీయమన్నారు. మాజీ ఎమ్మెల్యే ఆంధ్ర అధికారులను ఈ జిల్లాలో నియమించుకోవడం సిగ్గుచేటని, ప్రస్తుత ఎమ్మెల్యే నైనా వారిని వెంటనే జిల్లా నుండి వెనక్కి పంపాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం ఆంధ్ర ఐఎఎస్, ఐపీఎస్ లను తెలంగాణ నుండి వెనక్కి పంపుచున్నారని గుర్తు చేశారు. మధ్యాహ్నం వేల అవుతున్న, జిల్లా అధికారులు (డిఈ, ఏడీఈ) ఆఫీసుకు రాకపోవడం దారుణం అన్నారు. ముఖ్యమంత్రి సొంత జిల్లాలోనే ఇలాంటి పరిస్థితి ఇలా ఉంటే ఎలా అని ప్రశ్నించారు. కుల అహంకారి ఏఈ గోపాల్ రెడ్డిని తక్షణమే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా అధ్యక్షులు పృథ్వీరాజ్, బిఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ, అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి కళ్యాణ్ ఇతర మండలాల అధ్యక్ష కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల్లో సమస్యలు తలెత్తకుండా చూడాలి : ఎంపీడీవో

నవతెలంగాణ - ఊరుకొండ

మండలంలోని అన్ని గ్రామాల్లో ప్రజలకు ఎలాంటి సమస్యలు తలెత్తకుండా చూడాలని ఎంపీడీవో కృష్ణయ్య సూచించారు. సోమవారం ఊరుకొండ మండలంలోని ఊరుకొండపేట గ్రామాన్ని ఎంపీడీవో కృష్ణయ్య సందర్శించి గ్రామంలో పారిశుధ్యం, త్రాగునీటి ఇబ్బందులు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని పంచాయతీ కార్యదర్శికి సూచించారు. గ్రామంలోని నర్సరీని, పాఠశాల ఆవరణలో నాటిన మొక్కలను, పల్లెప్రకృతివనం, స్మశాన వాటికలను సందర్శించి పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. గ్రామ పంచాయతీ భవనంలో రికార్డులను తనిఖీ చేశారు. కార్యక్రమంలో ఏపీఓ నర్సిములు, పంచాయతీ కార్యదర్శి ఇబ్రహీం, గ్రామపంచాయతీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ప్రొఫెసర్ సాయిబాబా మరణం ప్రజా ఉద్యమాలకు తీరని లోటు

• డి హెచ్ పి ఎస్ జిల్లా అధ్యక్షులు కొమ్ము భరత్

నవతెలంగాణ -తాడూర్



ప్రొఫెసర్ సాయిబాబా మరణం ప్రజా ఉద్యమాలకు తీరని లోటుని ఆయన మరణానికి కేంద్ర ప్రభుత్వం బాధ్యత వహించాలని దళిత హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు కొమ్ము భరత్ డిమాండ్ చేశారు సోమవారం తాడూరు మండలం అంతారం గ్రామంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు ఈ సందర్భంగా కొమ్ము భరత్ మాట్లాడుతూ ప్రొఫెసర్ సాయిబాబా సేవలు అమోఘం అన్నారు దళిత గిరిజన వికలాంగుల ఉద్యమాలకు పౌర హక్కుల ఉద్యమాలకు అనేక రకాల సేవలు అందించారని ఆయన కొనియాడారు కేంద్ర ప్రభుత్వం అన్యాయంగా ఆయనపై ఉప చట్టం మోపి తొమ్మిది సంవత్సరాలు జైలుకు పంపి కనీసం అయిన అనారోగ్యంలో ఉన్న వైద్య సేవలు అందించకుండా దారుణంగా వ్యవహరించడం జరిగిందన్నారు. కేంద్రం ఒత్తిడితో ఆయను జైలు అధికారులు అనేక చిత్రహింసలు నరకయాతన గురి చేశారు కనీసం మంచినీళ్లు కూడా ఇవ్వకుండా వైద్యం అందించకుండా సతాయించడం జరిగిదని ఆవేదన చెందారు ఆయన 90 శాతం అంగవైకల్యంతో వీల్ చైర్ కి పర్మితమై ఉన్న మానవత్వం లేకుండా కేంద్ర ప్రభుత్వం కర్కశంగా వ్యవహరించిందన్నారు. ఆయన పశ్చిమగోదావరి జిల్లా అమలాపురంలో ఒక పేద కుటుంబంలో పుట్టి ప్రొఫెసర్ గా ఎదిగిన వ్యక్తి ప్రొఫెసర్ సాయిబాబా అన్నారు. చిన్న వయసులోనే పోలియో చోకి 90శాతం అంగవైకల్యంతో ఉన్నాడు అయినా పట్టుదలతో చదివి ప్రొఫెసర్గా ఎదిగి హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ, జవహర్లాల్ యూనివర్సిటీల్లో ప్రొఫెసర్ గా పని చేశారు. ప్రజా ఉద్యమాలకు కుల, మత విద్వేషాలకు వ్యతిరేకంగా పౌర హక్కుల కోసం అలాగే దళిత, గిరిజన, వికలాంగుల హక్కుల కోసం గొంతు విప్పిన వ్యక్తి ప్రొఫెసర్ సాయిబాబా అని కొనియాడారు. మహారాష్ట్రలో ఉన్నప్పుడు అక్కడి ప్రభుత్వం కేంద్రం సహకారంతో ఉపాచట్టం కింద ఆయనను అరెస్టు చేసి నాగపూర్ లోని అండా సెల్లో వేసి కనీసం వైద్యం అందించాలని ఆరోగ్యం సహకరిస్తే లేదని పలుమార్లు ఆయన అర్జీ పెట్టుకున్న పట్టించుకున్న పాపాన పోలేదు. 9 సంవత్సరాల పాటు చేయని నేరానికి అర్బన్ నక్సలైట్ ముద్ర వేసి ఆయనను 3588 రోజులపాటు చిత్రహింసలకు గురి చేశారన్నారు. ఒక సందర్భంలో జైలు అధికారులు నేరం ఒప్పుకుంటావా లేదా చస్తావా అని బెదిరిస్తే ఆయన నేను చావు నిరాకరిస్తున్న అంటూ కవిత్వం రాసి ప్రజలపై, పోరాటాలపై ఉన్న నిబద్ధతను చాటుకున్న వారు సాయిబాబా. సాయిబాబాని మోడీ షా ప్రభుత్వం కర్కశంగా వ్యవహరించి చిత్రహింసలకు గురిచేసింది అన్నారు. ఆ వేధింపుల వల్ల ఆయన అనారోగ్యానికి గురై నాడు, ఇతర ఆరోగ్య సమస్యలు ఆ చిత్రంతో వచ్చాయి. చివరకు సరైన సాక్షాదారాలు లేక సుప్రీంకోర్టు కేసు కొట్టి వేసి ఆయనను విడుదల చేయడం జరిగింది. ఆనాడు చిత్రహింసలు వల్ల, 90 శాతం అంగవైకల్యం ఉన్న అన్యాయంగా అరెస్టు చేసి కేంద్రం ఆయను చేసిన చిత్ర హింసల వల్లనే ఈనాడు అనారోగ్యానికి గురై ఆయన హాస్పిటల్ లో మరణించరు ఆయన మరణం ఉద్యమాలకు తీరని లోటు ఇది ముమ్మాటికి కేంద్ర ప్రభుత్వ హత్య కేంద్రమే ఆయన మరణానికి బాధ్యత వహించాలని ఆయన డిమాండ్ చేశారు. ఆయన మరణం పట్ల సంతాపాన్ని అలాగే వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ప్రభుత్వాలు ఉద్యమకారులను మేధావులను జైల్లో వేస్తే ఉద్యమాలు ఆగవు సమస్యలకు పరిష్కారం చెబితేనే అది సరైన నిర్ణయం అని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో డిహెచ్పిఎస్ నాయకులు కృష్ణయ్య, రాము వెంకటయ్య, లక్ష్మణ్ అర్జున్ నాగరాజు ,రాజు, గోపాల్, అనిల్ ,నాని, బాలయ్య మాసన్న అంజనేయులు పాల్గొన్నారు.

కిక్కిరిసిన ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం

• పండగ తర్వాత కలవడానికి వచ్చిన నాయకులు కార్యకర్తలు
• జమ్మి చేతిలో పెట్టి ఆలింగనం చేసుకున్న వైనం



నవ తెలంగాణ -మహబూబ్ నగర్ ప్రాంతీయ ప్రతినిధి

నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం జనంతో కిక్కిరిసిపోయింది. శనివారం దసరా పండుగ తర్వాత ఆదివారం సెలవు దినం కావడంతో సోమవారం క్యాంపు కార్యాలయానికి వచ్చి చేతిలో శనిగలు జమ్మి ఆకు పెట్టి ఆలింగనం చేసుకున్నారు. ఆప్యాయంగా ప్రేమగా పలకరింపులతో కార్యాలయం లో సంతోషాలు వెల్లువరిసాయి. పనిలో పనిగా ఆలింగనం తర్వాత సమస్యలను ఏకరువు పెట్టారు.మీకు ఏ సమస్య ఉన్నా నాతో సామరస్యంగా విన్నవించుకుంది. నేను అధికారులకు చెప్పి సమస్యలు పరిష్కారం అయ్యేదాకా నిద్రపోను. ఒకటి రెండు రోజుల్లోనే మా సమస్యలు పరిష్కారం కాలేదని బెంగ పెట్టుకోవద్దు. తహసీల్దార్ కార్యాలయంలో పరిష్కారం కానివి, ఆర్డిఓ స్థాయిలో పరిష్కారమయ్యేలా చూస్తానని తెలిపారు. అక్కడ కూడా పరిష్కారం కాకపోతే కలెక్టర్ ఆ తర్వాత కమీషనర్ స్థాయిలో సైతం ఏ పని పెండింగ్లో లేకుండా చూస్తాను ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి వచ్చిన వారికి భరోసా ఇచ్చి పంపారు. రాష్ట్రం ఏర్పడి బీఆర్ ఎఎస్ అధికారంలోకి వచ్చిన తర్వాత పదేళ్ల పరిపాలన చూశారు.నాడు ఆత్మగౌరవం లేక నాయకులను సమస్యలు పరిష్కరించలేక గేటు బయటనే ఉండేవారు. ఇప్పుడు అలా కాదు ప్రజాపాలన వచ్చింది.మీరు ఏసమస్య అడిగినా సాధ్యమైనంత వరకు పరిష్కారం చేస్తాను. నేను ప్రజల మనిషిని ప్రజల కోసమే పని చేస్తాను. మా నాన్న 40 సంవత్సరాల సుదీర్ఘమైన రాజకీయ అనుభవం మేలవించి నేను ముందుకు సాగుతాను. మచ్చలేని రాజకీయాలు నడిపిన మా నాన్న నాకు ఆదర్శం. అందుకే వైద్య వృత్తిని వదిలి రాజకీయాల్లోకి వచ్చాను. ఎలాగైతే వైద్యంలో నాణ్యత ఉంటుందో రాజకీయాలలో సైతం విలువలతో కూడిన పరిపాలన సాగించాలన్న లక్ష్యంతో ముందుకు సాగుతానని ఆయన నాయకులకు కార్యకర్తల ముందు ధీమా వ్యక్తం చేశారు.

ప్రాణ స్నేహితుని స్మారకార్థం ఆటల పోటీలు

నవతెలంగాణ పెద్దకొత్తపల్లి



మండల కేంద్రంలో కి ఆమ్లెట్ గ్రామమైన బాచారం గ్రామానికి చెందిన బాలయ్య కుమారుడు సాయి బాబా గత ఐదు సంవత్సరాల క్రితం అనారోగ్యంతో మృతి చెందాడు. తోటి స్నేహితులు సాయిబాబా స్మారకార్థం పెద్దకొత్తపల్లి మండల కేంద్రంలోని గ్రౌండ్లో నిర్వ హించారు. సాయి బాబా చిత్ర పటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్, టీపీసీసీ సభ్యులు చింతలపల్లి జగదీశ్వరరావు, డాక్టర్ పగడాల శ్రీనివాసులు ముఖ్య అతిథులుగా పాల్గొని గెలుపొందిన జట్లకు బహుమతి ప్రధానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్నేహానికి విలువ ఇచ్చి స్నేహితుని జ్ఞాపకార్థం ఆటల పోటీలను నిర్వహించి స్నేహానికి ఉన్న విలువను చాటరని, తోటి స్నేహితులు నిరూపించుకున్నారని వారు కొనియారు.

అలయ్ బలయ్

నవతెలంగాణ జడ్చర్ల



అలయ్ బలయ్ " కార్యక్రమాని ప్రారంభించిన కాంగ్రెస్ సీనియర్ నాయ కులు బాద్మి శివ కుమార్ దసరా పండుగ సంద్భంగా అలయ్ బలయ్ " కార్యక్ర మానికి జడ్చర్ల పట్టణం లో మొదటి సారిగా ఏర్పాటు చేయడం జరిగింది పుర ప్రముఖులు ఆప్యాయంగా పాల్గొని, మా ఆతిథ్యాన్ని స్వీకరించి విజయవంతం చేయడం నాకు చాలా సంతోషాని కలిగించింది. 75 సంవత్సరాల పైబడిన పెద్దలకు సన్మానాలు చేశారు.

రైతు బీమా చెక్కు అందజేత

నవతెలంగాణ ధరూర్

గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కె.టి దొడ్డి మండల పరిధిలోని వెంకటాపురం గ్రామానికి చెందిన రైతు వడ్డే వెంకటేష్ అనారోగ్యం తో మరణించారు. వారి కుటుంబ సభ్యులైన భార్య వి. శశికళకు గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి రైతు బీమా ద్వారా నిరుపేద కుటుంబానికి 5 లక్షలు రూపాయల చెక్కును అందజేశారు.ఎమ్మెల్యేకి ఎల్లప్పుడూ రుణపడి ఉంటామని తెలిపారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కురవ హనుమంతు, నాయకులు చక్రధర్ రావు, జి.వేణుగోపాల , ఉరుకుందు, రాఘవేంద్ర రెడ్డి, గోపి, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

తీలేరు గ్రామ పంచాయతీ కార్యదర్శిని సస్పెండ్ చేయాలి : బీసీ ఐక్యవేదిక

నవతెలంగాణ- మరికల్

కులాయి నీళ్ల కోసం వెళ్లిన మహిళ కరెంట్ షాక్ తో మరణించిన విషయం మరికల్ మండలం తీలేరు గ్రామంలో చోటు చేసుకుంది. మహిళ కరెంట్ షాక్ తో మృతి చెందిన సంఘటన తెలుసుకున్న బీసీ ఐక్యవేదిక నాయకులు జిల్లా అధ్యక్షులు కే.రాజు ప్రజాప్రతి, ప్రధాన కార్యదర్శి లింగంగౌడ్ మరణించిన మ్యాథరి లింగమ్మ కుటుంబాన్ని సోమవారం పరామర్శించారు. మరికల్ మండలం తీలేరు గ్రామానికి చెందిన మ్యాతరి లింగమ్మ చాలా రోజులుగా నీళ్ల రాకపోవడంతో ఇబ్బందులకు గురవుతున్న ఆ కుటుంబం దసరా పండుగ రోజు మంచినీళ్లు రావడంతో తొందరగా కులాయి నీళ్ల పట్టుకోవాలని ఆత్రుతతో కరెంటు షాక్ గురై మరణించింది. బీసీ ఐక్యవేదిక నాయకులు ఆ మృతి చెందిన మహిళ కుటుంబాన్ని పరామర్శించి ఆమె కుమారుడైన పరశురాముడుని ద్వారా వివరాలు తెలుసుకోగా ఎస్సీ కాలనీకి గత పది రోజుల నుంచి మంచినీళ్లు సరఫరా రాకపోవడంతో గ్రామ పంచాయతీ కార్యదర్శికి సమస్యను పరిష్కరించాలని గత పది రోజుల నుంచి కోరగా ఆయన పట్టించుకోక పోవడంతో పై అధికారి ఎంపీడీఓ కొండన్న దృష్టికి తీసుకువెళ్లాగా దసరా పండుగ రోజు మంచినీళ్ల పైప్ లైన్ సరిచేసి నీళ్లు వదలరు. నీటిని పట్టుకోవడానికి వెళ్లి మ్యాతరి లింగమ్మ ప్రమాదవశాత్తు కరెంటు షాక్ తగిలి చనిపోవడం జరిగింది పంచాయతీ కార్యదర్శి నిర్లక్ష్యం వల్లనే మరణించిందని ఆ కుటుంబ సభ్యులు తెలియజేశారు. ఇట్టి ప్రమాదానికి కారణమైన తీలేరు పంచాయతీ కార్యదర్శిని సస్పెండ్ చేయాలని ఎంపీడీవో కార్యాలయంలో ట్రైనీ కలెక్టర్ గరిమ నరులకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా బీసీ ఐక్యవేదిక నాయ కులు మాట్లాడుతూ నిరుపేద కుటుంబమైన మ్యాతరి లింగమ్మ కుటుం బాన్ని ఆదుకోవాలని బీసీ ఐక్యవేదిక డిమాండ్ చేస్తుందని అన్నారు. ఈ కార్యక్ర మంలో టిఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు పి.రాము, బీసీ ఐక్యవేదిక నాయకులు ఆంజనేయులుగౌడ్, తిరుపతయ్యగౌడ్, లక్ష్మన్న, ఆశప్ప, బాలకృష్ణ, పరుశురాం పాల్గొన్నారు.

కలెక్టరేట్‌లో ..
రైతు ఆత్మహత్యా యత్నం



నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

తమ కుటుంబానికి న్యాయం చేయాలని కోరుతూ ప్రజావాణి సందర్భంగా కలెక్టరేట్లో రైతు ఆత్మహత్యయత్నానికి పాల్పడిన ఘటన సోమవారం జోగులాంబ గద్వాల జిల్లా కలెక్టర్ కార్యాలయంలో చోటుచేసుకుంది. అయిజ మండలం గుడిదొడ్డి గ్రామానికి చెందిన రైతు పరుశరాముడు (45) తన పొలం వేరే వారిపై ఐజ తహసీల్దార్ రిజిస్టర్ చేశాడని ,, పలుమార్లు అధికారులను కలిసి తన భూమి తనకు రిజిస్టర్ చేయాలని వేడుకున్న ఫలితం లేకపో వడంతో సోమవారం ప్రజావాణి సంధర్బంగా జిల్లా కలెక్టర్ ముందు పురుగుల మందు సేవించాడు. పోలీసులు రైతుని గద్వాల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలి ంచారు. సదరు వ్యక్తి జూలై మాసంలో కూడా ఒకసారి ప్రజావాణి కార్యక్ర మంలో కలెక్టర్ ముందు పురుగుల మందు తాగాడు , అంతేకాకుండా స్వస్థలం అల్లంపూర్ గుడిదొడ్డి గ్రామం నుంచి కుటుంబ సభ్యులు అంతా కలిసి కాలిన డకన హైదరాబాద్ ముఖ్యమంత్రి ప్రజావాణి కార్యక్రమానికి వెళ్లి అక్కడ కూడా వినతి పత్రం సమర్పించారు. అయినప్పటికీ ప్రయత్నం లేకపోవడంతో నేడు మరల ప్రజావాణి క్రమంలో పురుగుల మందు తాగి ఆత్మహత్యా ప్రయ త్నం చేశాడు . తమకు న్యాయం చేసి తమ పొలాన్ని తమకు ఇప్పించాలని కుటుంబ సభ్యులు విలపిస్తూ వేడుకుంటున్నారు. తన పొలంను అక్రమంగా ఆక్రమిం చుకున్న రైతులపై చర్యలు తీసుకొని న్యాయం చేయాలని పలుసార్లు స్థానిక ఎమ్మార్వో జ్యోతిని వేడుకున్న ఎలాంటి స్పందన లేకపోవడంతో తమ చావుకు ఆమె కారణమంటూ కలెక్టర్ కార్యాలయం ఎదుట రైతులు వాపోయారు.

ప్రజావాణి దరఖాస్తులను పరిష్కరించాలి : కలెక్టర్



నవ తెలంగాణ - నారాయణపేట

ప్రజావాణి దరఖాస్తులను సకాలంలో పరిష్కరించాలని కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. సోమవారం కలెక్టరేట్ ప్రజావాణి సమా వేశ మందిరంలో జరిగిన ప్రజావాణికి 30 విన తులు వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజా వినతులు, ఫిర్యాదులను ట్రైనీ కలెక్టర్ గరిమ నరుల తో కలిసి కలెక్టర్ స్వీకరి ంచారు. ప్రజావాణిలో భూ సమస్యలు, ఇతర సమస్యల కు సంబంధించి దరఖాస్తులు వచ్చాయని, స్వీకరించిన వాటిలో ప్రాధాన్యతను బట్టి సత్వరమే కొన్నింటిని పరిష్కరించారు. వివిధ శాఖలకు చెందిన అర్జీలను సంబంధిత శాఖ అధికారులకు పంపించి పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో వివిధ సమస్యల పరిష్కారం కోసం ప్రజావాణి కార్యక్ర మంలో ప్రజలు చేసు కున్న దరఖాస్తులను సాధ్యమైనంత త్వరగా పరిశీలించి తమ పరిధిలో ఉంటే వెంటనే పరిష్కరించాలని, లేని పక్షంలో వారికి తగిన సూచనలు ఇవ్వాల్సిందిగా అధికారులకు సూచించారు. కార్యక్రమంలో ట్రైనీ కలెక్టరు గరిమా నరుల, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

చట్టపరంగా సమస్యలను పరిష్కరించాలి

- ఎస్పీ శ్రీనివాసరావు



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా జిల్లా లోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన 08 ఫిర్యాదులను జిల్లా ఎస్పీ టీ. శ్రీనివాసరావు స్వయంగా స్వీకరి ంచారు. వారి సమస్యలను సావధానంగా విని అర్జీలను స్వీకరించి ఆయా పోలీస్ స్టేషన్ల అధికారులకు ఫోన్ చేసి బాధితుల సమస్యలను చట్టపరంగా పరిష్కరించాలని ఆదే శించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ బాధితులకు ప్రతి సోమావారం అందుబాటులో ఉంటానని, బాధితులు ఎవ్వారైనా తమకు పోలీస్ స్టేషన్‌లో న్యాయం జరగలేదని భావించినట్లు అయితే ప్రతి సోమవారం నేరుగా తమని కలిసి ఫిర్యాదు ఇవ్వవచ్చని అన్నారు. భూ తగాదాలు, ఆస్థి తగాదాల విష యంలో చట్ట ప్రకారం, నిబంధనలకు అను గుణంగా నడుచుకుంటూ బాధి తులకు సత్వర న్యాయం అందించే విధంగా చూడటం జరుగుతుందని అన్నారు.ప్రజావాణి ఫిర్యాదులు ఏ మేరకు పరిష్కారమయ్యాయో ఎప్పటి కప్పుడు సమీక్షిం చుకుంటూ ప్రజలకు మరింత సమర్ధవంతంగా సేవలం దిస్తున్నామన్నారు. గ్రీవెన్స్ డే ద్వారా ప్రజలు నేరుగా తమ సమస్యలను అధి కారుల దృష్టికి తీసుకురావడం ద్వారా సాధ్యమైనంత త్వరగా వాటిని పరిష్కరించేలా చూస్తామని అన్నారు. సోమవారం వచ్చిన ఫిర్యాదులలో భూ వివాదాలకు సంబంధించి రెండు, ఇంటి నిర్మాణాన్ని అడ్డుకుంటున్నారు అని ఒకటి, గొడవలకు సంబందించి రెండు, ఇతర అంశాలకు సంబంధించి మూడు ఫిర్యాదులు అందాయని తెలిపారు.

పొలం కబ్జాకు పాల్పడి..
దాడీ చేసిన వ్యక్తులపై చర్యలు తీసుకోవాలి


- డీఎస్పీకి ఫిర్యాదు



నవతెలంగాణ - ధరూర్

కే.టీ.దొడ్డి మండలంలోని ఓ దళిత వ్యక్తిపై కొందరు అకారణంగా పొలం కబ్జాకు పాల్ప డటమే కాకుండా దాడీ చేసిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఇప్పటికీ రెండు నెలలు గడుస్తున్నా తమకు న్యాయం జరగటం లేదని పొలం కబ్జాకు పాల్పడి అకారణంగా నాపై దళితుడని చూడకుండా మూ కుమ్మడిగా దాడి చేసి కులం పేరుతో దూషించిన వ్యక్తులపై చర్యలు తీసుకొని వారిపై ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి తమకు న్యాయం చేయాలని బాధితులు సోమవారం గద్వాల డీఎస్పీకి ఫిర్యాదు చేశారు. వివరాల్లోకి వెళ్తే. కె.టి.దొడ్డి మండలం పాగుంట గ్రామానికి చెందిన మహేష్ దళితుడు ఈర్ల బండ గ్రామ శివారులోని సర్వే నంబర్ 150 లో గతంలో కొంత భూమిని కొను గోలు చేసి సాగు చేస్తున్నాడు. అయితే పాగుంట గ్రామానికి చెందిన రమేష్, వీరేష్, లొడ్డిత, రఘులు 22.8.2024 రోజున అట్టి పొలంలో వ్యవ సాయం చేస్తున్న సమయంలో పొలంలోకి ప్రవేశించి నువ్వు తక్కువ కులం వాడని కులం పేరుతో దూషించడమే కాకుండా అకారణంగా నాపై మూకు మ్మడిగా దాడి చేశారని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ విషయంపై కే.టీ.దొడ్డి పోలీసులకు ఫిర్యాదు చేసి 2 నెలలు గడుస్తున్నా ఇప్పటి వరకు తమకు ఎలా ంటి న్యాయం జరగలేదని డీఎస్పీకి వివరించారు. అకారణంగా దాడీ చేసి కులం పేరుతో దూషించిన వ్యక్తులపై చర్యలు తీసుకొని న్యాయం చేయాలని కోరారు.

మాజీ డైట్ ప్రిన్సిపాల్‌కు సన్మానం



నవతెలంగాణ - ధరూర్

ధరూర్ మండల కేంద్రంలోనికి ప్రవేశించిన బాపు బాటలో సత్యశోధన పాదయాత్ర కార్యక్రమంను ప్రార ంభించిన ఉమ్మడి మహబూగర్ జిల్లా మాజీ డీ ఈ ఓ , మాజీ డైట్ ప్రిన్సిపాల్ డాక్టర్ విజయ్ కుమార్‌ను జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డీఆర్ శ్రీధర్,వెంకట నరసింహులు మర్యాద పూర్వ కంగా కలిశారు.ఈ సందర్భంగా డాక్టర్ విజయకుమార్‌ని పూలమాల, శాలు వాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాములు, సంకట దేవన్న, వాటర్ మెన్ తిమ్మన్న, జహూర్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే వాటికి శ్రీహరికి మంత్రిపదవి ఇవ్వాలి

- కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు చెట్టే ఆనంద్

నవ తెలంగాణ - క్రిష్ణా

మక్తల్ నియోజకవర్గంలోని అన్ని సామాజిక వర్గాల మద్దతుతో, ఆశీర్వాదంతో మక్తల్ శాసనసభ్యులుగా వాకిటి శ్రీహరి గెలుపు చారి త్రాత్మకం అని, అధిష్టానం బడుగు బలహీన వర్గాల అభ్యున్నతిని దృష్టిలో ఉంచుకొని వాకిటి శ్రీహరికి మంత్రి పదవిని ఇవ్వాలని తంగడిగి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చెట్టే ఆనంద్ సోమవారం ఒక ప్రకటనలో కోరారు. మక్తల్ నియోజకవర్గం కర్నాటక సరిహద్దులో ఉండి, అభివృద్ధికి ఆమడదూరంలో నిలి చిందని, ఈ ప్రాంతం నుంచి ఎమ్మెల్యేగా ఎన్నికైన బహుజన ముద్దుబిడ్డ ఎమ్మెల్యేకి మంత్రి పదవి ఇవ్వాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కాంగ్రెస్ అధిష్టానం ఆ దిశగా ఆలోచించి నిర్ణయం తీసుకోవాలని కోరారు.

సత్వరమే ప్రజావాణి ఫిర్యాదులను పరిష్కరించాలి

- కలెక్టర్ బీ. ఎం సంతోష్



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ బీ.ఎం. సంతోష్ అధికారులకు సూచించారు. సమీకృత జిల్లా కార్యాల యాల సముదాయ సమావేశ మందిరంలో సోమ వారం నిర్వహి ంచిన ప్రజావాణి కార్యక్రమానికి 20 ఫిర్యా దులను స్వీకరించినట్టు పేర్కొన్నారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ఫిర్యాదుదారులు సమర్పించిన దరఖాస్తులను అదనపు కలెక్టర్లు నర్సింగ్ రావు, లక్ష్మీ నారాయణతో కలసి కలెక్టర్ స్వీకరించారు.వచ్చిన అర్జీలను పెండింగ్‌లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

మద్యం ప్రియులకు అడ్డాగా..
పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రాలు

- పాఠశాలలో బీర్, క్వార్టర్ సీసాలు, చిప్స్ ప్యాకెట్లు దర్శనం
- ఇబ్బందుల్లో విద్యార్థులు , పాధ్యాయులు
- పట్టించుకోని సంబంధిత అధికారులు
- ప్రశ్నార్థకంగా విద్యార్థుల చదువులు

నవతెలంగాణ - గట్టు

మండలంలోని మాచర్ల గ్రామ ప్రభుత్వ పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రం మందు ప్రియులకు అడ్డాగా మారు తోంది.గట్టు మండలంలోని మాచర్ల గ్రామంలో అంగ న్వాడీ సెంటర్లో ఈ ఘటన చోటుచేసుకుంది. ప్రతినిత్యం రాత్రి ఎనిమిది దాటితే చాలు అంగన్వాడీ కేంద్రాలు, పాఠ శా లలో మందుబాబులు బైఠాయించి మద్యం సేవించి అక్కడే ఖాళీ బాటిళ్లను వదిలివేస్తున్న పరిస్థితి నెల కొంది. మాచర్ల గ్రామంలోని విశాలమైన ఆవరణంలోని ప్రాథమిక పాఠ శాల, అంగన్వాడీ కేంద్రం , జిల్లా పరిషత్ పాఠశాలతో పాటు గ్రామ పంచాయతీ కార్యాలయం ఈ ఆవరణంలోనే కొనసా గిస్తున్నారు. ఇక్కడి పాఠశాలకు దా దాపు 800 మందికి పైగా విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారు. అంగన్వాడీతో పాటు 10వ తరగతి వరకు విద్యార్థులు విద్యను అభ్యసి స్తున్నారు. దసరా సెలవుల్లో , ఆదివారం , పాఠశాల కొనసాగిస్తున్న సమయంలో రోజు రాత్రి 7 నుంచి 11 గంటల వరకు గుర్తుతెలియని వ్యక్తులు మద్యం సేవించే ందుకు ఇది అడ్డగా ఏర్పాటు చేసుకున్నారు. పాఠశాలకు వచ్చే సరికి బీరు సీసాలు , వాటర్ బాటిళ్ల , చిప్స్ ప్యాకెట్లు, సిగరెట్లు , అగ్గిపెట్టెలు తదితర వస్తువులు పాఠశాల గ్రౌం డ్‌లో దర్శనమిస్తున్నాయి. పాఠశాలలో ఇలా ప్రతినిత్యం బీరు, క్వార్టర్ సీసాలు, చిప్స్ ప్యాకెట్లు సిగరెట్ డబ్బాలు అగ్గి పెట్టే డబ్బాలు దర్శన మిస్తున్న పరిస్థితి దాపురించింది. ఇలా ఉంటే పాఠశాలలో, అంగన్వాడి కేంద్రా లు ఒక బార్ అండ్ రెస్టారెంట్‌గా మారే పరిస్థితి ఏర్పడుతుందని స్థానికులు అంటున్నారు. ఇలాగనే వదిలిపెడితే పాఠశాలలు కూడా దాబాలుగా ఏర్పడే ప్రమాదం ఉంటుందని, రాత్రి కాకుండా పగలు హాలిడేస్ వస్తే ప్రమాదాలలో ఎక్కువగా చోటుచేసుకుంటున్న పరిస్థితి. ఇది మాచర్ల పాఠశాల ఒక్కటే కా కుండా విశాలమైన ఉన్న ప్రదేశాల్లో ఉన్న పాఠశాలల్లో పరిస్థితి దారుణంగా ఉంది. ఇప్పటికైనా పోలీస్ సిబ్బంది రాత్రి సమయంలో ప్రతిరోజు పెట్రో లింగ్‌కి వచ్చినప్పుడు పాఠశాలల వైపు చూడాల్సిన అవసరం ఎంతైనా ఉందని గ్రామస్తులు కోరుతున్నారు.



ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయులను నియమించాలి

- బీఆర్ఎస్‌వీ జిల్లా కోఆర్డినేటర్ కురువ పల్లయ్య



నవతెలంగాణ - జోగులంబ గద్వాల

ఐజ మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరత అధికంగా ఉందని విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా ఉపాధ్యాయులను నియమి ంచాలని కోరుతూ సోమవారం బీఆర్ ఎస్ వీ జిల్లా కోఆర్డినేటర్ కురువపలయ్య కలెక్టర్ బీ.ఎం సంతో ష్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా బీఆర్ ఎస్ వీ జిల్లా కోఆర్డినేటర్ మాట్లా డుతూ జిల్లా లోనే ఐజ మండలం విద్యా పరంగా చాలా వెనుక బడిందనీ, మండలంలోని అన్ని ప్రభుత్వ పీఎస్, యూపీఎస్, ఎంపీహెచ్ఎస్, జెడ్పీహెచ్ఎస్ పాఠశా లల్లో ఉపాధ్యాయుల కొరత చాలా తీవ్రంగా ఉండ డంతో విద్యార్థులు విద్యకు నోచుకోవడం లేద న్నారు. ప్రస్తుతం ఉపాధ్యాయులు బదిలీ లో వెళ్లిపో వడంతో పాఠశాలలో ఉపాధ్యాయులు లేకపోవడం వల్ల విద్యార్థులకు విద్యాను అందించే పరిస్థితి లేద న్నారు. టీచర్లు సబ్జెక్టుల వారీగా ప్రైమర్ స్కూల్లో మొత్తం కలిపి 65 ఖాళీలు ఉన్నాయని పేర్కొన్నారు. ఇటీ వల డీఎస్సీలో నియామక పత్రాలు అందుకున్న ఉపా ధ్యాయులను ఐజ మండలానికి కేటాయిం చడం లో మొదటి ప్రాధాన్యత ఇచ్చి అన్ని ఖాళీలను భర్తీ చేయా లన్నారు.ఖాళీలను మొత్తం ఓపెన్‌లో చూపి ంచి భర్తీ చేయాలని , ఎట్టి పరిస్థితుల్లో బ్లాక్‌లో ఉం చ వద్ద న్నారు. ప్రధానంగా వెంకటాపురం, గుడి దొడ్డి, సింధ నూరు, తొత్తి నోనీ దొడ్డి, మేడికొండ కాం ప్లెక్స్, ఉప్ప ల కాంప్లెక్స్, ఐజ కాంప్లెక్స్ పరిధిలో ఉపాధ్యాయుల కొరత చాలా తీవ్రంగా ఉందని, డీఎస్సీ 24లో నియా మకమైన ఉపాధ్యాయులతో ఖాళీలను భర్తీ చేయా లని కోరారు. కిస్టాపురం, బైన పల్లి లాంటి ప్రైమరీ స్కూళ్లలో ఒక టీచర్ కూడా లేక పోవడం దురదృ ష్టకరం , జెడ్పీహెచ్ఎస్‌లలో సబ్జెక్ట్ టీచర్లను నియ మించాలని, అసలు టీచర్లలేని ప్రైమరీ స్కూ ళ్లలో టీచర్లను పూర్తిస్థాయిలో నియ మించాలని కోరారు.

నూతన వాల్మీకి ఆలయ నిర్మాణానికి రూ. 25,000/-ల విరాళం



నవతెలంగాణ - గట్టు

జోగులాంబ గద్వాల జిల్లా నియోజకవర్గ గద్వాల మండలం బసల చెరువు గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న నూతన వాల్మీకి దేవాలయ నిర్మాణా నికి బీఆర్ఎస్ జిల్లా నాయకులు బాసు హనుమంతు నాయుడు తన వంతు సహాయంగా రూ.25,000/- రూపాయల నగదును వాల్మీకి కుల పెద్దలకు కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆంజనేయులు, కృష్ణ, వీర న్న, నరసింహులు, చిన్న రాములు, చిన్న వీరన్న, కొళాయి భాస్కర్, మజ్జు, నాయుడు ,కామేష్ గ్రామ వాల్మీకి నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

పత్తి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలి

- అఖిల భారత ప్రగతిశీల రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి యాదగిరి



నవ తెలంగాణ - ఊట్కూర్

రాష్ట్ర ప్రభుత్వం పత్తి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి ప్రభుత్వమే రైతుల నుంచి పత్తి కొనుగోలు చేయాలని అఖిల భారత ప్రగతిశీల రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బీ యాదగిరి డిమాండ్ చేశారు. సోమవారం అఖిల భారత ప్రగతిశీల రైతు సంఘం ఆధ్వర్యంలో మండల పరిధిలోని బిజ్వార్ గ్రామంలో సీపీఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో అఖిల భారత ప్రగతి శీల రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి హాజరై మాట్లాడుతూ జిల్లాలో రైతాంగం అతివృష్టి అనావృష్టి కి గురై విలవిలలాడుతున్న ప్రభుత్వాలు పట్టించుకోకపోవడం శోచనీయమన్నారు ఇటీవల కురిసిన భారీ వర్షాలకు జిల్లాలోని పత్తి రైతులు తీవ్రంగా నష్టపోయారన్నారు అరకోర దిగుబడి వచ్చిన పత్తిని అమ్మి పెట్టుబడులకు తెచ్చిన అప్పులు తీర్చుకుందాం అంటే గిట్టుబాటు ధరలు రావటం లేదన్నారు. జిల్లాలో దాదాపు లక్ష 65 వేల 150 ఎకరాలలో పత్తి సాగు చేస్తున్నట్టు ప్రభుత్వ లెక్కలు చెబుతున్నాయన్నారు. ఇందుకు తగ్గట్టుగా ప్రభుత్వం కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సీసీఐ) ద్వారా కొనుగోలు చేయు టకు కేంద్రాలను ఏర్పాటు చేయాలని ప్రస్తుతం రైతులు పత్తి తీసి దళారులకు అతి చౌకగా రూ.5 వేల నుంచి రూ.6500 మాత్రమే కొనుగోలు చేస్తున్నారని ఒక్కరో ఇద్దరికో 7 వేల పైచిలుకు ధర ఇస్తున్నారన్నారు. కనీసం ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర రూ. 7521లకు కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు . వెంటనే ప్రభుత్వం కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేసి తేమ శాతం 10 నుంచి 15 వరకు అవకాశం కల్పిస్తూ కొనుగోలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత ప్రగతిశీల రైతు సంఘం మండల అధ్యక్షులు చంద్రములు కార్యదర్శి అంజప్ప, ఉపాధ్యక్షులు గోవిందు కోశాధికారి చిన్న బాలు, పి రాము, జి రవీందర్ రెడ్డి, కే అంజప్ప, భీములు తదితరులు పాల్గొన్నారు

ప్రొఫెసర్ జీ.ఎన్ సాయిబాబాకు నివాళి

- దళిత ప్రజా సంఘాలు



నవతెలంగాణ - మక్తల్

దళిత ప్రజా సంఘాల ఆధ్వర్యంలో అంబేద్కర్ చౌరస్తా వద్ద, ప్రొఫెసర్ సాయిబాబాకు నివాళు లర్పించారు. అనంతరం వివిధ సంఘాల నేతలు మాట్లాడుతూ ప్రజాస్వామిక ప్రత్యేక తెలంగాణ ఉద్యమంలో ప్రత్యక్షంగా పాల్గొని, ఏ.ఐ.పీఆర్.ఎఫ్ కన్వీనర్ గా ఉంటూనే, తెలంగాణ ఉద్యమం న్యాయ బద్ధమైనదని, ఉద్యమాన్ని బలపరిచిన వ్యక్తి ప్రొఫెసర్ జి.ఎన్ సాయిబాబా ఢిల్లీ యూనివర్సిటీలో ప్రొఫెసర్ గా ఉంటూనే, మెరుగైన సమాజం కోసం, ప్రజా స్వామ్యతమైన భవిష్యత్తు కోసం ,సమ సమాజాన్ని కలలుగన్నారన్నారు. ఆదివాసుల మీద ,దళితుల మీద, పేదల మీద, జరుగుతున్న దోపిడీని అణచి వేతని వ్యతిరేకించారన్నారు. ప్రొఫెసర్ సాయిబాబా లాంటి ఆలోచనపరుడు, మేధావి, ఉద్యమకారుడు, చనిపోవడమనేది భారతదేశ హక్కుల ఉద్యమానికి జరిగిన పెద్ద నష్టంగా పరిగణిస్తున్నామన్నారు. ఈ కార్యక్ర మంలో... డీటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి సూర్యచంద్ర,కే ఎన్ పీ ఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కృష్ణ,అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు పృథ్వీ రాజ్, ఐఎఫ్టియూ నాయకులు బుట్టో, డీటీఎఫ్ అధ్యక్షులు పరంధాములు,కేఎన్పీఎస్ నాయకులు చంద్రశేఖర్, అంబేద్కర్ యువజన సంఘం మాజీ అధ్యక్షులు పోలప్ప, అడ్వకేట్ దత్తాత్రేయ, కే ఎన్ పీ ఎస్ నాయకులు లింగన్న, కొలిమి రాములు, విజయ్ కుమార్,ఉజ్జల్లి నారాయణ, టీపీవి రాష్ట్ర మాజీ అధ్యక్షులు మద్దిలేటి, టి వి వి జిల్లా మాజీ బండారి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

పూలే విగ్రహాన్ని ధ్వంసం చేసిన .. దుండగులను కఠినంగా శిక్షించాలి

- జ్యోతిరావు పూలే బీసీ సంఘం తెలంగాణ రాష్ట్ర వ్యవస్థాపకులు వాకిటి ఆంజనేయులు

నవతెలంగాణ - ధన్వాడ

వరంగల్ జిల్లా దేశాయిపేటలో మహాత్మ జ్యోతి బాపూలే విగ్రహాన్ని ధ్వంసం చేసిన దుండగులను వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని జ్యోతి రావు పూలే బీసీ సంఘం తెలంగాణ రాష్ట్ర వ్యవస్థాపకులు వాకిటి ఆంజ నేయులు ముది రాజ్ డిమాండ్ చేశారు. అడుగడుగున బీసీలను అవమా నపరుస్తూ, మహనీ యుల విగ్రహాలను ధ్వంసం చేస్తూ ఆత్మగౌరవంతో చెలగాటమాడుతున్నారని, ఈ దేశానికి విద్యను అందించిన మహనీయుడు, బడుగు బలహీనవర్గాలు ఆశాజ్యోతి మహాత్మ జ్యోతిరావుపూలే విగ్రహాన్ని కూ ల్చిన దుండగులను అరెస్టు చేయాల్సిందిపోయి వారికి కొమ్ము కాస్తున్న స్థానిక ఏసీపీ నందిరాం, సీఐ సుకూరు వెంకన్నలు బాధ్యతా రహితంగా వ్యవహ రిస్తున్నారని అన్నారు. మహాత్మ జ్యోతిబాపూలే విగ్రహాన్ని కూల్చడం యావత్ బీసీలపై దాడీ చేయడంతో సమానమని దుయ్యబట్టారు, వెంటనే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి దోషులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.



ప్రజావాణి ఫిర్యాదులను స్వీకరించిన డీఎస్పీ



నవ తెలంగాణ - నారాయణపేట

జిల్లా కేంద్రంలోని డీఎస్పీ కార్యాలయంలో సోమవారం డీఎస్పీ ఎన్.లింగయ్య ప్రజావాణి ఫిర్యాదులను స్వీకరించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి 5 ఫిర్యాదులు వచ్చినట్లు డీఎస్పీ తెలిపారు. వచ్చిన ఫిర్యా దులను సంబంధిత పోలీస్ స్టేషన్ల సీఐ, ఎస్ఐ లతో ఫోన్ ద్వారా డీఎస్పీ మాట్లాడుతూ వచ్చిన ప్రజావాణి ఫిర్యాదులను చట్ట ప్రకారంగా పరిష్క రించాలని సూచించారు. బాధితులకు అండగా ఉండి న్యాయ సహాయం అందించడానికి పోలీస్‌స్టేషన్ సిబ్బంది కృషి చేయా లన్నారు. బాధి తుల ఫిర్యా దులపై వెంటనే చర్యలు తీసుకొని పరిష్కరిం చేందుకు కృషి చేయా లన్నారు. బాధితుల ఫిర్యాదు మేరకు చేపడుతున్నా దర్యాప్తు పూర్వాపరాలను బాధి తులకు ఎప్పటికప్పుడు తెలియజేయాలన్నారు. ప్రజలు అత్యవసర సమ యంలో డయల్ 100 కి కాల్ చేసి పోలీసులకు సమాచారం ఇవ్వాలని , సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, సైబర్ నేరా లకు కంప్లైంట్ చేయడానికి టోల్ ఫ్రీ నెంబర్ 1930 గుర్తుంచుకోవాలని తెలిపారు.


చికిత్స పొందుతూ పూజారి మృతి



నవతెలంగాణ - మల్దకల్

మండలంలోని ఎల్కూర్ గ్రామానికి చెందిన రంగస్వామి ఆస్పత్రిలో చికిత్స పొందుతూ సోమవారం ఉదయం 5:30 గంటలకు మృతిచెందాడు. వివరాలు ఇలా ఉన్నాయి..ఈ నెల 12న ఉదయం చింతల ముని దేవా లయ పూజారిగా పనిచేస్తున్న ఆయన పూజ ముగించుకుని ఎల్కూర్ గ్రామానికి వెళ్తున్న సమయంలో మల్దకల్ సమీపంలో కుక్కలు ఘర్షణ పడుతూ వచ్చి సైకిల్ మోటార్‌పై వెళ్తున్న రంగస్వామిని తాకడంతో బైక్ అదుపుతప్పి కింద పడింది. ఆయనకు తీవ్ర గాయాలు కావడంతో ఆస్పత్రికి తరలించగా అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందాడు.చింతల ముని దేవాలయ పూజారి సద్దల చిన్న రంగస్వామి మృతి పట్ల స్వయంభు లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవా లయం చైర్మన్ పట్వారి ప్రహ్లాద రావు, ఈవో సత్య చంద్రారెడ్డి సంతాపం తెలిపారు.

నేటినుంచి వాల్మీకి విగ్రహ ..
పునఃప్రతిష్టాపన మహోత్సవాలు



నవతెలంగాణ - మల్దకల్

మండల కేంద్రంలోని స్వయంభు లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం సమీపంలో స్వస్తిశ్రీ క్రోధి నామ సం ఆశ్వీయుజ శు తయోదశిలు తేది 15-10-2024 మంగళవారం నుంచి తేది 17-10-2024 గురువారం వరకు గ్రామంలో నూతనంగా నిర్మించిన శిలామంటపంలో వాల్మీకి విగ్రహ పునః ప్రతిష్టాపన మహోత్సవాలు నిర్వహి ంస్తున్నట్లు మల్దకల్ గ్రామ వాల్మీకి సంఘం సోమవానం ఒక ప్రకటనలో తెలిపారు. హరివాయు గురువుల ప్రేర ణచే జ్ఞాన భక్తి వైరాగ్యము కొరకు వేదమూర్తులైన బ్రాహ్మణములు, గ్రామపెద్దలు, గ్రామ వాల్మీకి సంఘం ఆధ్వర్యంలో నిర్వహించబడును. ఈ ప్రతిష్టాపన కార్యక్రమము బ్రహ్మశ్రీ జె.రమేశాచార్యులు మల్దకల్ సహస్రధిక ప్రతిష్టానచార్యులు (1044), వారి బృందంచే యజ్ఞము నిర్వహిస్తున్నట్లు తెలిపారు. దైవకార్యక్రమానికి తమవంతు ఆర్థికసాయం చేసి స్వామికృపకు పాత్రులుకావాలని కోరారు.

కార్యక్రమ వివరాలు..

మంగళవారము ఉదయం గణపతి పూజ, పుణ్యా వాచనం, గోపూజ, ధ్వజరోహణము,యాగశాల ప్రవేశం, వాస్తుపూజ, యోగిని సర్వత బద్రమంత ఆహ్వానము రక్షాబంధనం, ఋత్విక్కరణము, యోగా అగ్ని ప్రతిష్ఠా హోమంలు, జపములు, సాయంత్రం జలాధివాసము, మంత్రపుష్పం, స్వస్తివాచనం, మహా మంగళహారతి, ఊరేగింపు, బుధవారం ఉదయం ఆవాహిత దేవతా హెూమంలు, గణపతి, పురుషాసూక్త, మన్యు, పొవమాన, శ్రీసూక్త, రామా యణ సూక్త హెూమం, సాయంత్రం దీక్షహోమం, గ్రామోత్సవం, మహాసన్నము, జలా దివాసం శయ్యాదివాసం, పుష్పాధివాసం, ధాన్యాధివాసం మహామంగళ హారతి, స్వస్తి, తీర్థప్రసాదముల వితరణ. గురువారం పౌర్ణమి ఉదయం గం. 5-05 ని.లకు రోహిణి నక్షత్రయుక్త మందు వాల్మికి విగ్రహము ప్రతిష్ఠలు, నేత్రోన్మేళనం, ప్రాణ ప్రతిష్ఠ జ్వాలాదర్శనం, గోదర్శనం, కుంభం, బలిహరణం, పూర్ణాహుతి, ఆశీర్వచనం తదితర కార్యక్రమాలునిర్వహిస్తున్నట్లు తెలిపారు. మధ్యాహ్నం 1-00 గంటకు అన్నదానం. ప్రతిరోజు వాల్మీకి రామాయణ పారాయణం, ప్రవచనములు, భజనలు కలవు. భక్తాదులు ఈ కార్యక్రమ సందర్భముగా జరిగే పూజా కార్యక్రమాలలో పాల్గొని ప్రతిష్ట కార్యక్రమములను తిలకించి స్వామి వారి ఆశీర్వాదాన్ని పొందాలని తెలిపారు.

నేటి నుంచి పశువులకు టీకాలు

నవతెలంగాణ - మాగనూర్

మండలంలో అన్ని గ్రామాల్లో మంగళవారం నుంచి వచ్చేనెల 14.11. 24 వరకు పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో పశువులకు గాలికుంటూ వ్యాధి నివా రణ టీకాలు వేస్తున్నట్లు మండల పశు వైద్యాధికారి రాఘవేందర్ గౌడ్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. పశువులు వ్యాధి బారిన పడకుండా పశు పోషకులు పశువులకు టీకాలు వేయించుకోవాలని కోరారు.